నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 24-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 342 | పేజీలు: 4 | వెల: రూ.1/-

తిరుపతిలో పెళ్లి చేసుకోవాలి...

అతిలోకసుందరి శ్రీదేవి వారసురాలిగా సినీ రంగంలోకి వచ్చిన జాన్వీ కపూర్ తన టాలెంట్ తో అగ్రనటిగా ఎదిగింది. పాన్ ఇండియా సినిమాలతో ఆమె ఎంతో బిజీగా ఉంది. బాలీవుడ్, టాలీవుడ్ అనే తేడా లేకుండా వరుసగా సినిమాలు చేస్తోంది. తారక్ తో 'దేవర2', రామ్ చరణ్ తో 'ఆర్సీ 16' సినిమాలు చేస్తోంది.తాజాగా బాలీవుడ్ దర్శకనిర్మాత కరణ్ జోహార్

మంత్రి లోకేశ్‌కు చిరు బర్త్‌డే విషెస్

నేడు ఏపీ మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా లోకేశ్‌కు మెగాస్టార్ చిరంజీవి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా బర్త్‌డే విషెస్ తెలిపారు. "ప్రియమైన లోకేశ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు.

రాహుల్ గాంధీకి అస్వస్థత

- ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్న రాహుల్
- వైద్యుల సూచన మేరకు ప్రచారాన్ని రద్దు చేసుకున్నారన్న ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్
- ఎన్నికల ర్యాలీలో పాల్గొంటారని వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి23,(నిజం చెపుతాం) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య కారణాలతో ఆయన నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్ లో రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. నేడు షెడ్యూల్ ప్రకారం మాదిపూర్ లో ఎన్నికల ర్యాలీ జరుగుతుందని చెప్పారు. భారీ బహిరంగసభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని... ఒంటరిగానే పోటీ చేస్తున్నామని చెప్పారు. రిపబ్లిక్ డే తర్వాత రాహుల్, ప్రియాంక సహా ఇతర నేతలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తారని తెలిపారు.

కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు

- 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడి

- మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల భక్తుల పుణ్యస్నాలు
- కుంభమేళాకు 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా

ఉత్తర ప్రదేశ్జనవరి23,(నిజం చెపుతాం) ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతోన్న కుంభమేళాలో ఇప్పటి వరకు 10 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు దేశవిదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ప్రకటనను విడుదల చేసింది. గురువారం రోజున మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపింది.మకర సంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని, 1.7 కోట్ల మంది పౌష్ పౌర్ణిమ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపింది. పండుగల వేళల్లో భక్తులు భారీగా తరలి వస్తుండటంతో పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశంలో భక్తుల సంఖ్యపై ప్రభుత్వం పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమల్లో ఉండవని వెల్లడించింది. కుంభమేళాకు ఈసారి 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది.

తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టనున్న జేఎస్ డబ్ల్యూ...

రూ. 800 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న జేఎస్ డబ్ల్యూ

దీని ద్వారా 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి

- మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ ను ఏర్పాటు చేయనున్న జేఎస్ డబ్ల్యూ
- డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారుతుందన్న రేవంత్ రెడ్డి

దీని ద్వారా 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి

రక్షణ రంగంలో అత్యాధునిక పరిజ్ఞానం

జనవరి23,(నిజం చెపుతాం) దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో తెలంగాణ ప్రభుత్వం పలు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటోంది. ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. ప్రభుత్వంతో ఎంవోయూలు చేసుకున్నాయి.

2

జీహెచ్ఎంసీలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 10 లక్షలకు పైగా దరఖాస్తులు

- 10.71 లక్షల దరఖాస్తులు వచ్చాయన్న గృహనిర్మాణ శాఖ అధికారులు
- 7.50 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్లు వెల్లడి
- వారం రోజుల్లో మిగిలిన దరఖాస్తులను పరిశీలిస్తామన్న అధికారులు

హైదరాబాద్,జనవరి23.(నిజం చెపుతాం) ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలో 10 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 10.71 లక్షల దరఖాస్తులు వచ్చాయని గృహనిర్మాణ శాఖ అధికారులు తెలిపారు. ఈరోజు వరకు 7.50 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని, వారం రోజుల్లో మిగిలిన దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని వెల్లడించారు.సర్వే పూర్తయ్యాక జీహెచ్ఎంసీలో వార్డు సభలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. 2,249 మంది సిబ్బంది దరఖాస్తుల పరిశీలనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సర్వే సిబ్బంది వివరాలనుhttps://indirammaindlu.telangana.gov.in/applicantSearch వెబ్ సైట్‌లో చూడవచ్చని తెలిపారు.గతంలో దరఖాస్తు చేసుకోని వారు వార్డు సభల్లో కొత్తగా దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు. మొదటి దశలో

నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ లెక్కన జీహెచ్ఎంసీలో 24 నియోజకవర్గాలకు 84 వేల ఇళ్లు వస్తాయని తెలిపారు.

ఏఐ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రీ స్కిల్లింగ్ అవసరం...

- దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఏపీ మంత్రి నారా లోకేశ్

అమరావతి,జనవరి23,(నిజం చెపుతాం) ప్రపంచవ్యాప్తంగా ఏఐ ట్రాన్స్ ఫార్మేషన్ కారణంగా డేటా సైంటిస్టులు, ఏఐ ట్రైనర్లు, ఎథికల్ ఏఐ స్పెషలిస్టులకు డిమాండ్ ఏర్పడుతుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. గ్లోబల్ ఎకానమీస్ %డ% లేబర్ మార్కెట్లపై ఏఐ పరివర్తన ప్రభావం అనే అంశంపై దావోస్ ఆల్పైన్ గోల్డ్ హోటల్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వరల్డ్ ఎకనమిక్ ఫోరం వైట్ షీల్డ్ ఆర్థిక విభాగం మాజీ చీఫ్ జెన్నీఫర్ బ్లాంకే, గూగుల్ డైరక్టర్

(గవర్నమెంట్ ఎఫైర్స్) సెలిమ్ ఎడే సంధానకర్తలు వ్యవహరించారు. సమావేశంలో మంత్రి నారా లోకేశ్ ఏఐ గురించి ఆసక్తికరంగా ప్రసంగించారు.

ఆస్కార్ నామినేషన్స్ వచ్చేశాయి...

- 97వ ఆస్కార్ అవార్డులపై సర్వత్రా ఆసక్తి
- మార్చి 27న ఆస్కార్ ప్రదానోత్సవం
- నామినేష్లనను ప్రకటించిన అస్కార్ అకాడమీ

జనవరి23,(నిజం చెపుతాం) లాస్ ఏంజెలిస్ నగరాన్ని కార్చిచ్చు చుట్టుముట్టడంతో ఆలస్యమైన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ నామినేషన్లు ఎట్టకేలకు వచ్చేశాయి. ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ దర్శకుడు... ఇలా అనేక కేటగిరీల నామినేషన్లను ఆస్కార్ అకాడమీ నేడు ప్రకటించింది. కాగా, 97వ ఆస్కార్ అవార్డుల పండుగ మార్చి 27న నిర్వహించనున్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ

- బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఇంకెంత కాలయాపన చేస్తారని ప్రశ్న
- రిజర్వేషన్లను పెంచుతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చిందన్న కవిత
- రాష్ట్ర ప్రభుత్వం వైఖరితో బీసీలకు అన్యాయం జరుగుతోందన్న ఎమ్మెల్సీ

2

హైదరాబాద్,జనవరి23.(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఇంకెంతకాలం తాత్సారం చేస్తారని కవిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కులగణన పూర్తి చేసి రిజర్వేషన్లను పెంచుతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా అమలు చేయలేదని మండిపడ్డారు. బీసీలకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కానీ గత బడ్జెట్‌లో అరకొర కేటాయింపులు చేశారని ఆరోపించారు.



దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వం సూపర్ సక్సెస్...

10 కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు

గత ఏడాది కంటే మూడు రెట్లు పెరిగిన పెట్టుబడులు

రాష్ట్రానికి రానున్న పెట్టుబడుల విలువ రూ. 1.32 లక్షల కోట్లు

హైదరాబాద్,జనవరి23.(నిజం చెపుతాం) తెలంగాణకు భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి విజయవంతంగా పర్యటనను ముగించారు. రికార్డు స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ప్రభుత్వం సూపర్ సక్సెస్ అయింది. మూడు రోజుల దావోస్ పర్యటనలో ఏకంగా రూ. 1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. మొత్తం 10 కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందాలు చేసుకుంది. కొత్త ఒప్పందాలతో 46 వేల మందికి

ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. గత ఏడాది దావోస్ పర్యటనతో తెలంగాణకు రూ. 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ ఏడాది పెట్టుబడులు మూడింతలు పెరగడం గమనార్హం.

దిల్ రాజు తల్లికి అస్వస్థత...

- దిల్ రాజు నివాసంలో మూడో రోజు ఐటీ సోదాలు
- సోదాల్లో పాల్గొన్న మహిళా ఉన్నతాధికారి సహా 21 మంది ఐటీ అధికారులు
- దిల్ రాజు తల్లిని ఆసుపత్రికి తరలించిన దిల్ రాజు కూతురు, ఐటీ అధికారిణి

2

తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టనున్న జేఎస్ డబ్ల్యూ..

మొదటిపేజీ తరువాయి..

తాజాగా తెలంగాణలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ ను స్థాపించనున్నట్టు జేఎస్ డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. అమెరికాకు చెందిన డిఫెన్స్ టెక్నాలజీ సంస్థ అనుబంధంతో ఈ యూనిట్ ను నెలకొల్పనుంది. రూ. 800 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఈ మేరకు జేఎస్ డబ్ల్యూతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ సంస్థతో రక్షణ రంగంలో కీలక ఆవిష్కరణలతో పాటు డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఒప్పందంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ... రక్షణ రంగంలో అత్యాధునిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు కీలకంగా మారుతుందని చెప్పారు.

ఐటీ సోదాలు జరుగుతుండగా దిల్ రాజు తల్లికి అస్వస్థత...

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, టాలీవుడ్ నిర్మాత దిల్ రాజు నివాసంలో మూడోరోజు ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. సోదాల్లో భాగంగా దిల్ రాజు ఇంట్లో ఐటీ శాఖ మహిళా ఉన్నతాధికారి పాల్గొన్నారు. 21 మంది అధికారులు దిల్ రాజు ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్నారు. సోదాలు జరుగుతున్న సమయంలో దిల్ రాజు తల్లి అస్వస్థతకు గురయ్యారు. దీంతో దిల్ రాజు కూతురు ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వారి వెంట ఐటీ అధికారిణి కూడా ఆసుపత్రికి వెళ్లారు. చికిత్స అనంతరం ఐటీ అధికారిణి తిరిగి దిల్ రాజు ఇంటికి వచ్చారు. ఈ సమయంలో ఫోన్ మాట్లాడమని తన చేతిలోని ఫోన్‌ను ఐటీ అధికారిణి... దిల్ రాజుకు ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఫోన్ తీసుకోకుండా దిల్ రాజు ఆమెపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే కామారెడ్డి డిక్లరేషన్‌ను ఉల్లంఘించారన్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల బీసీ వర్గాల్లో ఏమాత్రం విశ్వాసం లేదని విమర్శించారు. ఈ వైఖరితో రాష్ట్రంలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రధాన హామీ అయిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం అమలు చేయడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అమలు చేస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్నారని తెలిపారు. బీసీ గణనను అశాస్త్రీయంగా నిర్వహించారని, డెడికేటెడ్ కమిషన్ పేరిట కాలయాపన చేసే ఆలోచన కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అంటే చులకన ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది అవుతోందని, మండల, జిల్లా పరిషత్‌ల పదవీకాలం కూడా ముగిసిందని గుర్తు చేశారు. కానీ రిజర్వేషన్లను పెంచి ఎన్నికలను నిర్వహించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లను 42 శాతం పెంచాల్సిందే అన్నారు.

మాడుగులపల్లి మండలం ఆగా మోత్కూర్ గ్రామీణ బ్యాంకులో నిండు దోపిడి

మాడుగుల పల్లి మండలం జనవరి 23 (నిజం చెప్తా) మాడుగుల పల్లె మండలం ఆగమొత్కూర్ గ్రామంలో గ్రామీణ వికాస్ బ్యాంకులో బ్యాంకు మేనేజరు రైతులను అడ్రగండంగా మోసం చేస్తూ లోన్లు ఇవ్వకుండా కాలం గడుపుతూ పాత కాయితాలు కొత్త రుణమాఫీ పాత రుణమాఫీ అంటూ అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ బ్యాంకు మేనేజర్ ఎన్నో విధాలుగా రైతులను ఇబ్బంది గురి చేస్తున్నారు ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే తనపై స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు భీమనపల్లి కల్వెలపాలెం ఆగా మోత్కూర్ పోరెడ్డి గూడెం బొమ్మ కళ్ళు చిన్న గూడెం హిందువుల చిరుమర్తి చర్లగూడెం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బ్యాంకు మేనేజర్ రైతులపై ఎటువంటి రెస్పాన్సిబిలిటీ లేకుండా వ్యవహరిస్తున్నారు తమపై అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఈరోజు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ఘనంగా సుభాష్ చంద్ర బోస్ జయంతి

ఆలేరు జనవరి 23 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆదర్శనగర్ లో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నీ పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాల వేసి వారిని స్మరించుకోవడం జరిగింది. రాబోయే తరాలకు నేతాజీ గురించి తెలియజేస్తూ వారిలో దేశంపై ప్రేమ మక్కువను పెంపొందిస్తూ దేశ అభివృద్ధిలో యువత పాలుపంచుకోవాలని పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డెమాన్ నరేందర్, జిల్లా నాయకులు బడుగు జాంగిర్, కామిటి కారి కృష్ణ, పులిపలుపుల మహేష్, కంతుల శంకర్, సీనియర్ నాయకులు చిలువేరు నరసింహారెడ్డి, వడ్డెమాను కిషన్, కళ్లెం రాజు, ఐలి సందీప్, బోడుపట్ల రాజశేఖర్, ఎగ్గిడి సంపత్, సుక్క రాజు %శ్రీ%, ఎలగందుల రమేష్, పగడాల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు కటకం వెంకటేష్, ఎలగల వెంకటేష్, గుర్రం నరసింహులు, పరమణి స్వామి, మాక్సుద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ శ్రీ రేఖ, మార్కెట్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం

- భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలను అభివృద్ధి చేసే భాధ్యత నాది
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు
- 21వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ చేసే కార్యక్రమం సిఎం రేవంత్ రెడ్డి తన బుజాలపై వేసుకున్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 23(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి వ్యవసాయ మార్కెట్ నూతన చైర్పర్సన్ కునకుంట్ల రేఖ బాబురావు, మార్కెట్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ వారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... యాదాద్రి భువనగిరి జిల్లా సంబంధించిన రెండు నియోజకవర్గాలను సశ్యశామలం చేసే ఎమ్మెల్యేలు మీకు దొరకడం అదృష్టమని ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ప్రజల్లో ఉండి కష్టపడే ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీర్ల అయిలయ్యలు తెలిపారు. గత ప్రభుత్వం చేయని రుణమాఫీని చేసామన్నారు. 21వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ చేసే కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భుజాలపై వేసుకున్నారని చెప్పారు. ఎన్ని కష్టాలున్న రైతన్నలను, నేతన్నలను మరవద్దని సిఎం అన్నారని గుర్తు చేశారు. విప్లవాత్మక నిర్ణయం తీసుకొని రైతు అమ్మిన వడ్లకు 3రోజుల్లో డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. జనవరి 26న రైతు భరోసా ఎకరాకు 6వేల రూపాయలు సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి ఇస్తారని అన్నారు. గత ప్రభుత్వం 10సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వనందున సిగ్గుతో తల దించుకోవాలని అన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. ప్రభుత్వం పోయిందని ప్రతీ కార్యక్రమానికి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు అడ్డు పడుతున్నారని అన్నారు. బిఆర్ ఎస్ పార్టీ నాయకులకు తెలంగాణ సస్యశ్యామలం అవ్వడం వారికి ఇష్టం లేదని మహిళలలు సంతోషంగా ఉండడం ఇష్టం లేదని రైతులు సంతోషంగా ఉండడం ఇష్టం లేదని ఎన్ని అడ్డంకులు వేసిన ప్రజలకు అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఎంతో సాహసోపేతంగా 2లక్షల రూపాయల రైతు రుణమాఫీ సిఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. గత ప్రభుత్వంలో రుణమాఫీ చేస్తే మిత్తి కిందికే పోయిందని అన్నారు. గ్రామ సభలలో మహిళలతో మట్లాడుతుంటే దాన్ని తప్పుగా చిత్రీకరించి ఎమ్మెల్యేను నిలదుస్తున్నారని అని పేపర్లలో సోషల్ మీడియాలలో రాయడం సిగ్గుచేటన్నారు. మొదటిసారి సన్న వడ్లకు బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. నియోజకవర్గంలో సాగునీటి కాలువలకు

500కోట్లు తీసుకొచ్చామని, పల్లెపాడు వద్ద 10ఏండ్లు ఆగి ఉన్న కాల్వను పూర్తి చేసి చెరువులు నింపి రైతులకు నీరు అందించామన్నారు. అన్ని విధాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టిపిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎవ్వరూ ఆందోళన చెందొద్దు అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలు

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి:జనవరి 23(నిజం న్యూస్)ఈరోజు అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై అర్హుల జాబితా పై ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ సభలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. నిజమైన అర్హులను ప్రజా సమక్షంలో ప్రజల చేత ఆమోదం చేయించి ప్రతీ పేద వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందకూడదు . ఇది నిరంతర ప్రక్రియ జాబితాలో పేరు రానివారు వారు తమ దరఖాస్తులను అధికారులకు అందజేయాలని తెలిపారు. గత పాలకులు చేసిన సంక్షేమ పథకాల దుర్వినియోగం కాకుండా, గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా చేసేందుకు ఈ ప్రజా అభిప్రాయ సేకరణ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా అందరికీ న్యాయం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

చాడ గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభ...

- అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల అందిస్తాం...
- కొత్త రేషన్ కార్డుతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం అందిస్తాం..
- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



మోటకొండూరు: జనవరి 23(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని చాడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని ఈ సంధర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు రద్దు చేసి కేవలం 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారన్నారు. మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు. కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు. అదే విధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, ఇస్తామన్నారు. గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వబోతున్నాము అని చెప్పారు. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో ఇల్లు నిర్మిస్తము అని తెలిపారు. ఈ నాలుగు రోజుల పాటు జరిగే ప్రజా పాలన గ్రామ సభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి వారికి అందిస్తాం అని అన్నారు. ఈ ప్రజాపాలన కార్యక్రమాలన్ని నిరంతరంగా జరుగుతాయి ఈ జనవరి 26వ తేది వరకు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాము అని అన్నారు. ఎన్నికల్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22 వేల కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతి నెల 300 కోట్లు ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు. గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, వైస్ చైర్మన్ మదర్, ఆర్డీవో కృష్ణ రెడ్డి, డిఆర్డిఓ నాగిరెడ్డి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి, చాడ గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

తుర్కపల్లి, జనవరి 23(నిజం చెపుతాం) :మండలం లోని ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెన్స్ దశరథ గౌడ్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ స్వతంత్ర సమరంలో ఆజాద్ హిందూ ఫౌజ్ ను స్థాపించి యువకులకు శిక్షణ ఇచ్చి స్వతంత్రం రావడంలో కీలకపాత్ర వహించారని అన్నారు. సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల సందర్భంగా ప్రతి పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ గురించి ఉపన్యాసాలు ,వ్యాసరచన పోటీలు ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సకినాల వెంకట ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి, రాధా, శైలజ, రాజేశ్వరి ,శిరీష, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

తుర్క కాశ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన ఎస్కే బడేసాబ్

సంస్థాన్ నారాయణపురం,జనవరి23,(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సచివాలయంలో పౌరసరఫరాల,నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలంగాణ తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.గడిచిన 10 ఏళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో తుర్క కాశ కార్మిక సోదరులకు పట్టించుకునే పాపాన పోలేదు అని ఇప్పుడు ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం లో తుర్క కాశ కార్మికుల సమస్యలను నెరవేర్చాలని అదేవిధంగా ప్రజా పాలన భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఆత్మీయ భరోసా,రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో మొట్ట మొదటి ప్రాధాన్యత తుర్క కాశ కార్మిక సోదరులకు ఇవ్వాలని తుర్క కాశ కార్మిక సోదరులకు 45 సంవత్సరాల నిండిన వారికి పెన్షన్ మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు.అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి తుర్క కాశ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తగిన పరిష్కారం చూపుతానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తుర్కకాశ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రహీం,తదితరులు, పాల్గొన్నారు.

ఒంటి కాలిపై నిల్చుని రైతుల నిరసన...

రాజపేట,జనవరి 23(నిజంచెపుతాం)కాలేశ్వరం జలాల్లో భాగంగా మల్లన్న సాగర్ 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని గొలుసు కట్టు చెరువులు నింపాలని రైతులు ఐదు రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు.గురువారం ఒంటికాలిపై న నిల్చుని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ. అయ్యా బీర్ల ఐలయ్య మీరు గతంలో తన సొంత నిధులతో కాలువలు తవ్వించి రాజపేట మండలో ని అన్ని చెరువును నింపి శాస్యశ్యామలం చేస్తామని చెప్పిన హామీ ఇంతవరకు అమలు కాలేదని, పశువులకు తాగడానికి నీరు కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజపేట మండలంలోని పొట్టిమర్రి వాగు ద్వారా నీరు క్రిందకు పోతున్న రాజపేట మండలానికి ఎటువంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజంపేట మండల రైతులపై దయచూపి 6 కిలోమీటర్ల కాలువని తవ్వించి గొలుసు కట్టు చెరువు నింపాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సాధన రైతు జేఏసీ మండల కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి రైతులు గుంటి బీరప్ప, కాకల్ల కమలాకర్ ,గొడుగు బాలయ్య, మహేందర్ రెడ్డి,బోనాల వెంకటయ్య మరియు మల్ల గూడెం, కుర్రారం, దూది వెంకటాపురం,రేణికుంట, సింగారం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

మండలం లో మూడవ రోజు గ్రామసభలు...

తుర్కపల్లి, జనవరి 23(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలంలో మూడవరోజు గ్రామ సభలను నిర్వహించారు. మండలంలోని దత్తాయి పల్లి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ శైలందర్ ఆధ్వర్యంలో, నాగయపల్లి గ్రామంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో, కొండాపూర్ గ్రామంలో తహసిల్దార్ దేశ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభలను నిర్వహించారు. మండలంలోని దయ్యం బండ తండా, రాంపూర్ తండా, రామోజీ నాయక్ తండ, మల్కాపురం, చిన్న లక్ష్మాపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. గ్రామ సభల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు ల కోసం గతంలో ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారు కాకుండా మిగతా వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్తాయిపల్లి గ్రామం స్పెషల్ ఆఫీసర్ రామారావు,మాజి ఎంపీటీసీ గిద్ద కరుణాకర్, మాజి ఉపసర్పంచ్ లు ఎరుకల వెంకటేష్ గౌడ్, గొప్ప సిద్ద రెడ్డి, అధికారులు జెస్సిక, యశోద,చరణ్ సింగ్,పంచాయతీ సెక్రటరీ నర్సింహా,స్వాతి,కారోబార్ ఎరుకల స్వామి గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధ్యానబోయిన బొందయ్య, జేరిపోతుల చంద్రయ్య, దేవరుప్పుల బాలయ్య, గొప్ప అనసూర్య, కొడారి పావని,ఓబీసీ జిల్లా కో ఆర్డినేటర్ ఐలయ్య,గొప్ప లింగ రెడ్డి, బీరకాయల అనిల్ కుమార్, ధ్యానబోయిన మల్లేష్, కరుణాకర్,జిట్ట కిషన్, కొండల్ రెడ్డి, పోచయ్య,సందీప్,మాధవరం కృష్ణ,గుండ సత్తయ్య,కొండం బాలరాజు గౌడ్ గ్రామ యువకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల్లో గందర గోళం...

-మల్లాపురంలో ఆరు గ్యారంటీ లపై ప్రశ్నించిన కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట,జనవరి23(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలు రసాభాసగా మారాయి. గురువారం సాదు వెళ్లి,మాసాయిపేట,మల్లాపురం, కాచారం, సైదాపురం, గౌరాయిపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో అర్వత ఉన్నా లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లు చేర్చలేదని పలువురు ఆందోళనకు దిగారు. మల్లపురం గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాసాయిపేటలో వంటేరు సురేష్ రెడ్డి, కాచారంలో పి వై ఎల్ రాష్ట్ర నాయకులు బెజడి కుమార్ అధికారం నిలదీశారు. ప్రధానంగా వ్యవసాయ కూలీలకు యేట 12 వేల రూపాయల ఆర్థిక సహాయవధించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక విషయంలో అంతట ఆందోళనలు జరిగాయి. జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పని దీనాల్లో పాల్గొన్న వారి పేర్లను మాత్రమే

లబ్ధిదారుల జాబితాలో చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని వ్యవసాయ కూలీలు తీవ్రంగా వ్యతిరేకించారు.ఉపాధి హామీకి పనులకు వెళితే వచ్చే కూలీ కి రెట్టింపు కూలి ఇతర పనుల్లో లభిస్తుండడంతో తాము విధిలేని పరిస్థితుల్లో వెళ్ళమంటున్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్ళని కారణంగా తమను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిని పొందడానికిఎలా పేర్కొంటారు అంటూవ్యవసాయ కూలీలు అధికారులను నిలదీశారు. భూమిలేని నిరుపేదలందరినీ ఉపాధి హామీతో సంబంధం లేకుండా అర్హులుగా గుర్తించి రూ.12 వేల హార్దిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

నారాయణపురం ప్రజాపాలన గ్రామసభ

- అధికార విపక్షాల మధ్య వాగ్వాదం
- గందరగోరానికి గురైన గ్రామ ప్రజలు

సంస్థాన్ నారాయణపురం,జనవరి23,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ గ్రామ సభలలో ప్రజల విన్నపాలకు అధికారులు సమాధానాలు తెలుపుతున్నారు.ఈ గ్రామసభలో అర్హులైన వాళ్లకు వారి పేర్లను చదివిపిస్తున్నారు.ఈ ఈ నేపథ్యంలో గ్రామంలోని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని ఎండగట్టేటువంటి చర్యలు చేశారు.ప్రభుత్వ పథకాలు ఏ ప్రాతిపదికన ఇచ్చారంటూ ఎంతమందికి మేలు జరిగిందంటూ సభలో తీవ్ర వాగ్వాదానికి దిగారు.ఈ సందర్భంగా అధికార పార్టీ నాయకులు కొందరు వారితో వాగ్వాదానికి దిగారు.గ్రామ సభలోని ప్రజలు తీవ్ర అయోమయ పరిస్థితికి గురయ్యారు.ఈ నేపథ్యంలో కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రభుత్వ పథకాల గురించి ఆయన ఇచ్చిన వివరణతో సభలో ఏర్పడిన గందరగోళం సర్దుమనిగింది. ప్రభుత్వ పథకాల జాబితాలో

లేనటువంటి వాళ్ళు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియని అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో,ఏపీవో,విలేజ్ సెక్రటరీ,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: సుబ్బురి శ్రీనివాస్

యాదగిరిగుట్ట,జనవరి 23(నిజంచెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లో పథకాలు అర్హులందరికీ అందిస్తామని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బురు శ్రీనివాస్అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని నిరుపేదలకు ఉపాధి హామీ పథకం లో పనిచేసిన వారికి సంవత్సరానికి 12 వేల రూపాయల ఇచ్చే లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి,ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు గ్రామ సభలో నిరసనలతో పాటు దూషణల పర్వం మొదలుపెట్టారని 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కనీసం ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంటే ఓర్వలేక గ్రామ సభలో సభ నిర్వహించకుండా దాడులు చేయడం మంచి పద్ధతి కాదని,గత ప్రభుత్వంలో లాగా నాలుగు గోడల మధ్య లబ్ధిదారులను ఎంపిక చేయడం లేదని ప్రజల సమక్షంలోనే ప్రజలందరి ఆమోదంతోనే లబ్ధిదారులను ఎంపిక చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.ఇకనైనా బుద్ధి మార్చుకొని ప్రభుత్వానికిసలహాలు, సూచనలుఅందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ యాదగిరిగుట్ట మండల శాఖ అధ్యక్షులు ఉప్పునూతల రాజశేఖర్, మోటకొండూరు మండల శాఖ అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా లింగాల లింగయ్య

ఇంకా చందుర్తి జనవరి 23(నిజం న్యూస్): చందుర్తి మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఈ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గౌరవ అధ్యక్షులు గొట్టే మనోహర్, ఎండీ అజీమ్ ల సమక్షంలో లింగాల లింగయ్య సూర్య రిపోర్టర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఏనుగుల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రాజూరి విష్ణు కుమార్, సంయుక్త కార్యదర్శి, బొట్లవర్ శ్రీనివాస్, కోశాధికారిగా లింగాల తిరుమల్, ప్రచార కార్యదర్శి మేడిశెట్టి మధు, కార్యవర్గ సభ్యులు, మ్యాకల కొమురయ్య, మర్రి నిశాంత్, యాకోబ్, కొడగంటి గంగాధర్, రాజూరి సద్గుణ చారి, వంకాయల కార్తీక్,

రాజూరి రఘురాం, మొయినుద్దీన్, కృష్ణ వీరిని ఎన్నుకోవడం జరిగింది, వీరిని గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులను శాలువాతో సన్మానించారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ

వరంగల్ ప్రతినిధి జనవరి 23 నిజం చెప్తాతా%శీ% వరంగల్ మండలం శంభునిపేట సెంటర్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమం కేయు జేఏసీ చైర్మన్ కత్తెనపల్లి దామోదర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి సంగె%శీ% మాజీ ఎంపీపీ కక్కర్ల సదానందం జ్యోతిరావు పూలే సామాజిక వేదిక రాష్ట్ర అధ్యక్షులు కెడల ప్రసాద్ హాజరై నేతాజీ చిత్రపటానికి పుష్పలంకరణ వేసి అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తేవడంలో ముఖ్య భూమిక పూచించిన యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఇల్లందుల సమ్మయ్య టిఆర్ఎస్ సీనియర్ నాయకులు యాడాల జగపతి నీలం సంజీవ జోరిక సదానందం కత్తెరపల్లి కుమారస్వామి ఎండి సర్దార్ ఎస్ కె వలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా నేతజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

చందుర్తి జనవరి 23(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంమరిగడ్డ బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బొంబోతుల ప్రశాంత్, రాంరెడ్డి వెంకట్ రెడ్డి లు స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "భారత స్వాతంత్ర్య చరిత్రలో సుభాష్ చంద్రబోస్ కృషి మరువలేనిదని, మన దేశానికి అజాద్ హిందూఫౌస్ అనే సైనిక దలాన్ని ఏర్పాటుచేసి బ్రిటీషర్ల గుండెల్లో భయాన్ని నింపిన వీరుడు చంద్రబోస్ అని, నేటి తరానికి అయన జీవిత విశేషాలను చెప్పాల్సిన భాద్యత మనందరిదీ అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా కౌన్సిల్ సభ్యులు పొంచేట్టి రాకేష్, నాయకులు చింతకుంట గంగాధర్,పుప్పాల మోహన్ రెడ్డి, అయోధ్య పర్శరాములు, చింతకుంట సాగర్,బోడిగే శంకరయ్య (ఎల్ ఐ సి), దారం రాజశేఖర్ రెడ్డి, మారుపాక సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్ పి హెచ్ ఎస్ మల్యాల కు తన వంతు ప్రోత్సాహకంగా అందించిన ప్రముఖ ఎన్నారై అనపర్తి రాజు

చందుర్తి జనవరి 23(నిజం న్యూస్): చందుర్తి మండలం మల్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 26 ను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఆటల పోటీలకు తనవంతు ప్రోత్సాహకంగా మల్యాల గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్నారై అనపర్తి రాజు 10 వేయిల రూపాయలను హెడ్ మాస్టర్ శరత్ చంద్ర కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ప్రసాద్, సతీష్, సుధాకర్, దివ్యసాగర్, మధు, సుమన్, మధు, గంగాధర్, నరేందర్, శంకర్, శ్రీనివాస్, రాజు మరియు ఉపాధ్యాయ బృందం, సేవా సమితి సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జన్మదిన వేడుకలు

చందుర్తి జనవరి 23(నిజం న్యూస్): చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలను స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర పోరాటంలో దేశంకోసం వారి పూర్తి జీవితాన్ని త్యాగం చేశారని, అందువల్లే మనకు స్వాతంత్రం వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు ప్రసాద్, సతీష్, సుధాకర్, దివ్యసాగర్, మధు, సుమన్, మధు, గంగాధర్, నరేందర్, శంకర్,శ్రీనివాస్, రాజు మరియు ఉపాధ్యాయ బృందం, సేవా సమితి సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామసభలో గందరగోళం

- అధికారులకు గ్రామస్తుల మధ్య తీవ్రవాగ్వాదం
- రసాభాసగా మారిన గ్రామసభ

మహాదేవపూర్(భూపాలపల్లి)జనవరి 23 (నిజం చెపుతాం)జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలం, సూరారం గ్రామంలో గ్రామసభ కార్యక్రమం గురువారం ఉదయం నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపికలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామసభ రసాభాసగా మారింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, మరియు రైతు భరోసా కై ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమ పేరు రాలేదంటూ, అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీనిపై స్పందించిన అధికారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, ఇది నిరంతర ప్రక్రియ అని గ్రామస్తులకు సూచించారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు నిరంతరం దరఖాస్తులు చేసుకుంటూ పోతే, పథకాల లబ్ధి పొందేది ఎప్పుడూ అని అధికారులను ప్రశ్నించారు. గ్రామస్తుల ప్రశ్నలకు అధికారులు మౌనంగా ఉండడంతో, స్థానిక నాయకులు గ్రామస్తులను బుజ్జగించే ప్రయత్నం చేశారు, లబ్ధిదారుల ఎంపికలో తమ పేరు రాలేదంటూ అధికారులతో మొరపెట్టుకుంటున్న, గ్రామస్తుల సందేహాలకు బదులివ్వాల్సిన అధికారులు మౌనం వహించడం, స్థానిక నాయకుల జోక్యం తో గ్రామసభ తీవ్ర గందరగోళం మధ్య ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎంపిఓ ప్రసాద్, డిఎల్ పిఓ వీరభద్రయ్య, ఏఈఓ రచన, సెక్రటరీ అంజలి, కారోబార్ రాజమౌళి, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

మామిడి తోటల లో సస్య రక్షణ, మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

- జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు. మరియన్న.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 23, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు, తొర్రూరు, కేసముద్రము తదితర మండలాలలోని పలు గ్రామాల్లో గురువారం సాగులో ఉన్న మామిడి తోటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేసిన జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి జినుగు మరియన్న. తేనెమంచు పురుగు నివారణకు లీటర్ నీటికి రెండు గ్రాముల ఎసిఫేట్ ం ఆకు మచ్చ నివారణకు రెండు గ్రాముల సాఫ్ కలిపి పిచికారి చేయాలన్నారు. పిచికారి చేసేటప్పుడు చెట్టు మొత్తం తడిచే విధంగా మొదలు కూడా తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు. మామిడికాయలు నాణ్యత కొరకు పిందె దశలో, నిమ్మకాయ దశలో ఉన్నప్పుడు ఫ్రూట్ బ్యాగింగ్ చేయాలన్నారు. దీనివల్ల కాయలు ఆకర్షణీయంగా, మంచి రంగుతో ఉండి మార్కెట్లో మంచి గిరాకీ వస్తుందన్నారు. మామిడికాయలను పక్వ దశలో కోసి కార్బైడ్ రహితంగా మాగించి రైతులు ఓన్ మార్కెటింగ్ చేసుకోవడం వలన నేరుగా రైతుకి మంచి ఆదాయం వస్తుందన్నారు. రైతులు సిఫారసు చేసిన ఎరువులు వాడాలి. వర్షాకాలం ఆరంభ సమయంలో కొమ్మ కత్తిరింపులు చేసి, పచ్చి రొట్టెలు కూడా వేసి కలియదున్నాలి. నూతన రకాల సాగుతో పాటు, మల్చింగ్, బిందు సేద్యం, పర్టిగేషన్, అధిక సాంద్రతల మొక్కలు నాటడం లాంటి పలు పద్ధతులు పాటించాలి. మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలైన హిమాయత్, దశేరి, ఆమ్రపాలి, ఆల్ఫన్సో, గులాబీ, తెల్ల గులాబి, నీలం, పునాస తదితర నీ సాగు చేయాలన్నారు. ఈ సందర్శనలో అధికారి వెంట రైతు బొల్లు అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ లు ఉన్నారు.

హాస్టల్ లో కనిపించని వార్డెన్...

- వార్డెన్ గా వాణి (ఏఎన్ఎం),
- జిల్లా డిడి 2 సార్లు మెమో ఇచ్చిన మారని వార్డెన్ తిరుమల రావు.
- విద్యార్థులకుఅందుబాటులో ఉండని మెనూ పాటించని,
- హాస్టల్ వార్డెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలి.
- జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో,
- జిల్లా డిడి దేశిరామ్ ను కోరిన బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి,జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 23, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి దేశి రామ్ ను కలిసి గురువారం వినతి పత్రం అందించిన అనంతరం ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఎంతో శ్రద్ధతోటి ప్రతిష్టాత్మకంగా తీసుకుని విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మెస్ చార్జీలు పెంచితే హాస్టల్లో ఉండే కొంతమంది వార్డెన్ లు పందికొక్కుల్లాగా పేద పిల్లల నోర్లు కొట్టి, వారి కడుపు కొట్టి తమ కడుపులను నింపుకుంటు ప్రభుత్వాన్ని చెడ్డ పేరు తీసుకువస్తున్నారు అని అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం (ఎం పి హెచ్) రైల్వే ట్రాక్ పక్కన హాస్టల్ వార్డెన్ గా విధులు నిర్వర్తిస్తున్న తిరుమల రావు ఉదయం 10 గంటలు అయినా కూడా హాస్టల్లో కనపడకుండా సమయపాలన పాటించకుండా ఎక్కడో ఉండి కేవలం ఏఎన్ఎం వాణి తో మాత్రమే విద్యార్థులకు చాలీచాలని సరుకులు అందిస్తున్నాడు. వార్డెన్ మాత్రం విద్యార్థులకు అందుబాటులో లేకుండా తన సొంత కార్యకలాపాలు చేసుకుంటూ ఆన్ డ్యూటీ లో ఉన్నట్లు జిల్లా అధికారులను నమ్మిస్తున్నాడు. దాదాపు 80 మంది ఉండే విద్యార్థులకు కేవలం ఒక్క గ్లాస్ మాత్రమే రాగి మాల్టు పోసి అదేవిధంగా అర లీటర్ పాలుతో నీళ్ల లాంటి రాగి మాల్ట్ ను విద్యార్థులకు పెడుతున్నారు. అదేవిధంగా మెనూ ప్రకారం కాకుండా తమకు ఇష్టం వచ్చినట్లుగా చాలి చాలని టిఫిన్ భోజనం పెడుతున్నారు. సాయంత్రం సమయంలో స్నాక్స్ ముచ్చట దేవుడెరుగు. ఇప్పటివరకు ఆ హాస్టల్లో ఉండే విద్యార్థులకు స్నాక్స్ అంటే తెలియని విధంగా హాస్టల్ వార్డెన్ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. మాల్టులో పోసే చక్కెరలో ఎర్రని చీమలతో కూడిన చక్కెరను పోసి విద్యార్థులకు అందిస్తున్నారు. హాస్టల్ వార్డెన్ సమయపాలన పాటించకుండా విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా కేవలం ఏఎన్ఎం తో మాత్రమే తన వార్డెన్ డ్యూటీని నిర్వర్తిస్తున్నాడు. తను మాత్రం తన సొంత కార్యకలాపాలు చేస్తూ ఆన్ డ్యూటీ లో ఉన్నట్టు జిల్లా అధికారులను నమ్మిస్తున్నాడు. ఈ విధంగా అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడు. గతంలో కూడా ఈ వార్డెన్ పై అనేక ఆరోపణలు ఉండటంతో గతంలో పాల్వంచ హాస్టల్ లో దసరా సెలవుల తర్వాత కూడా హాస్టల్ తెరవకపోవడంతో సస్పెండ్ చేశారు అదేవిధంగా ఖమ్మం జిల్లాలో కూడా ఈ వార్డెన్ ను సస్పెండ్ చేశారు అయినా కూడా తన డబ్బు బలంతో పైరవీ తోటి కమిషనర్ తనకు దగ్గర అంటూ రీవోక్ చేపించుకునిమహబూబాబాద్ జిల్లాకు డిప్యూటేషన్ పైన రావడం జరిగింది. ఇటువంటి వార్డెన్ యొక్క డిప్యూటేషన్ రద్దుచేసి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల డిడి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, టౌన్ అధ్యక్షుడు ధారావత్ హాతిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మె%శీ%డ్రాయి లో నేతాజీ జయంతి వేడుకలు

వరంగల్ ప్రతినిధి జనవరి 23 నిజం చెప్తాతా%శీ% సంమె%శీ% మడలం మె%శీ%డ్రాయి గ్రామంలో నేతాజీ జయంతి వేడుకల ను పురస్కరించుకొని మె%శీ%డ్రాయి గ్రామంలో హై స్కూల్ లోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర ఏఐసిసి మెంబర్ గూడ రాజేందర్ రెడ్డి హై స్కూల్ హెచ్ఎం విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి కూడా విజయకుమార్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కేశవులు మండల ప్రధాన కార్యదర్శి అనుముల కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి యాకయ్య పార్టీ అధ్యక్షులు అనుముల కుమారస్వామి చిరంజీవి కమలాకర్ అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ పరికి దయాకర్ ఇంద్రమ్మ కమిటీ సభ్యులు పరికి స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

నల్లు శ్రీకాంత్ రెడ్డికి మంత్రి పొంగులేటి పరామర్శ...

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 23 నిజం న్యూస్ శ్రీకాంత్ రెడ్డికి మాతృవియోగం మరిపెడ: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కాంట్రాక్టర్ నల్లు శ్రీకాంత్ రెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి నల్లు పద్మ(60) బుధవారం అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బురహాన్ పురంలోని శ్రీకాంత్ రెడ్డి ఇంట్లో గురువారం పద్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి సోదరుడు నల్లు అశోక్ రెడ్డి, కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మంత్రి వెంట ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మెన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా డీసీసీబీ చైర్మెన్ తాళ్లురి బ్రహ్మయ్య, నూకల అభినవ్ రెడ్డి, పానుగోలు రాంలాల్, గంధసిరి అంబరీష, కాంగ్రెస్ నాయకులు పాశం నరేష్ రెడ్డి, ఖమ్మం జిల్లా నాయకులు కళ్లెం జాన రెడ్డి ఉన్నారు. నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు..ఖమ్మం జిల్లా పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తంబూరి దయాకర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెదబోయిన ఐలమల్లు, కోట వెంకట్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, కుడితి వెంకట్ రెడ్డి, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, రామసహాయం రఘునందన్ రెడ్డి, కుడితి నర్సింహా రెడ్డి తదితర ప్రముఖ నాయకులు నల్లు పద్మకు నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో నల్లబోలు ప్రవీణ్ రెడ్డి, తేజావత్ నెహ్రూ, తేజావత్ భరత్, మాజీ ఎంపీటీసీ గుగులోతు రమేష్, రాచంకొండ అంజి, ఈర్ల రవి, తదితరులున్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

తొర్రూరు జనవరి 23(నిజం చెప్పుతాం) రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు వీరన్న నాయక్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్రం వరంగల్ అధికారి చింతల అన్వేష్, పర్యవేక్షకుడు బానోతు దేవీలాల్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత నియమాలపై గురువారం పట్టణంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలు, పాటించవలసిన జాగ్రత్తలపై నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. వీరన్న నాయక్మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించాలని, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవాలని కోరారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బరిగెల నారాయణ, ప్రతినిధులు బాలాజీ, నరేష్, బిక్షపతి, ప్రవీణ్ , మహేష్, పవన్, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఏకగ్రీవ మైన కుమ్మర సంఘ గ్రామ కమిటీ

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ 23 నిజం న్యూస్ మండల కమిటీ మరియు జిల్లా ఉపాధ్యక్షులు అలవాల వెంకన్న గారి ఆధ్వర్యంలో చిల్లంచర్ల గ్రామ కుమ్మర సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది దీనిలో గ్రామ గౌరవ అధ్యక్షులుగా అల్వాల నరసయ్య సలహాదారులుగా అలువాల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు గా అలువాల మల్లయ్య ప్రధాన కార్యదర్శి గా కోలిషల్మ సతీష్ కోశాధికారిగాఆలువాల నరేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది దీనిలో మండల కమిటీ గౌరవాధ్యక్షులు కొయ్యడ రామయ్య ముఖ్య సలహాదారుగణపారపు మల్లయ్య సలహాదారులు రాచకొండ రామచంద్రయ్య మండల అధ్యక్షులు అలవాల ఉపేందర్ ప్రజాపతి ప్రధాన కార్యదర్శి దూకుంట్ల వెంకన్న కోశాధికారి పాలబిందెల సోమయ్య మరియు చిల్లంచర్ల గ్రామ కుమ్మర సంఘ సభ్యులు పాల్గొన్నారు

కుక్కల దాడిలో ఇరవై గొర్రెలు మృతి...

బయ్యారం: జనవరి. 23 (నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలోని జగ్గుతండ గ్రామ పంచాయతీ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో గురువారం తెల్లవారుజామున ఇరవై గొర్రెలపై, వీధి కుక్కలు దాడి చేసి చంపినట్లు నాసర్ల వీరన్న యాదవ్ గొర్రెల పెంపకందారుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మునుపెన్నడూ లేని విధంగా కుక్కలు ఉన్నాయని, వాటి దాటికి మా ఇంటి ఆవరణలో దొడ్డిలోని నా జీవాలు మృతి చెందాయని తెలిపారు. దీని తో సుమారుగా లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన జీవాలను పశు వైద్యులు శవ పంచనామా చేయనున్నట్లు తెలిసింది.

నేడు బయ్యారంలో జరిగే గ్రామసభ సద్వినియోగం చేసుకోండి

బయ్యారం:జనవరి.23.(నిజం చెపుతాం)మండల కేంద్రంలోని బయ్యారం పంచాయతీ కార్యాలయంలో (నేడు) శుక్రవారం నిర్వహించే గ్రామ సభను ప్రజలందరూ వినియోగించుకోవాలని కాంగ్రెస్ నాయకులు 8 వ వార్డు మాజీ మెంబర్ పోతుగంటి సుమన్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే, గ్రామ సభలలో ఇందిరమ్మ ఇండ్లు,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, రైతుబంధు,పథకాలకు దరఖాస్తు చేసుకొని వారు చేసుకోగలరని,రేషన్ కార్డులో,ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందవద్దని అన్నారు. రేషన్ కార్డులో పేరు రానివాళ్లు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని గ్రామపంచాయతీకి రావాలని,ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగే ఈ గ్రామసభను ప్రజలందరూ వినియోగించుకోవాలని వారు కోరారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

మేఘన్న అభయహస్తం అందజేత

రేవల్లి మండల రిపోర్టర్ 23 (నిజం చెపుతాం)రేవల్లి మండలం తల్పునూరు గ్రామంలో సయ్యద్ అఫ్రీన్ ఆరోగ్యం బాగలేక చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శిలా రెడ్డికి విషయం చెప్పగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభయహస్తం ద్వారా చనిపోయిన సయ్యద్ అఫ్రీన్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్పునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఎక్కే వెంకటేష్, గోవర్ధన్, పెద్ద కురుమత్ రెడ్డి, వెంకటయ్య, యాదయ్య, రాజ వర్ధన్ రెడ్డి, కృష్ణయ్య, ఖాజా, బాలరాజు, మైను, జలీల్, రవి, మైబు, కురుమయ్య, ఫాజిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రేవల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

రేవల్లి మండల రిపోర్టర్ 23 (నిజం చెపుతాం) రేవల్లి మండల కేంద్రంలో బుధవారం ఏమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ నెల 30 న వనపర్తిలో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు సాంస్కృతిక మహా ప్రదర్శన సన్నాహక సభ సమావేశం జయప్రదం చేయాలని, రేవల్లి మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ పూర్ణకంటి కిరణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా ఎన్నికయ్యారు.కో కన్వీనర్ లు తప్పెట రాముడు మాదిగ, బంగారయ్య మాదిగ, దేవరపాక కాశయ్య మాదిగ, నియమించడం జరిగింది. డప్పు కళాకారుల ఎన్నిక మండల కన్వీనర్ సమావేశం జరిగింది. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు(బాలస్వామి) బాచి మాదిగ, కురుమయ్య మాదిగలక్ష డప్పులు వెయ్యి గొంతులు డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 07 న హైదరాబాదు నగరంలో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయడంలో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల కమిటీని వివిధ గ్రామాల నుండి వచ్చిన మాదిగ యువకులు విద్యార్థుల తో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు. కావున ప్రతి గ్రామం నుండి డప్పు జబ్బకు వేసుకొని తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోనరసింహ మాదిగ, బాలస్వామి మాదిగ, దేవయ్య మాదిగ, పరమేష్ మాదిగ, తప్పట మల్లయ్య మాదిగ, కుల పెద్దలు, వివిధ గ్రామాల విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

జనవరి 26న జెండా ఆవిష్కరణ రోజు భారత రాజ్యాంగ పీఠికను చదివించాలి : ధర్మసమాజ్ పార్టీ

రేవల్లి మండల రిపోర్టర్ 23 (నిజం చెబుతాం) రేవల్లి మండలం, తల్పునూర్ గ్రామంలో ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ధర్మ సమాజ పార్టీ తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన మరియు జేఏసీ ఉమ్మడిగా నమస్కరించి, వ్రాయు విజ్ఞప్తి. భారత దేశ సమస్తానికి అది శాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం. అందుకని భారత గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ అమలు నాడు రిపబ్లిక్ డే రోజు జనవరి 26 న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంధాన్ని, దాని రూపశిల్పి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అక్కడ ఏర్పాటు చేయాలి. ప్రతిరోజు విద్యాసంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థనా స్థానం లో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ నిర్ణయాన్ని జీఓ ద్వారా తీసుకువస్తారని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్ల స్వామి మండల నాయకులు కురుమన్న, రమేష్, ఎల్లస్వామి, సుల్తాన్, పరమేష్, మధు, మహేష్, కరుణాకర్, రాము, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.లి

కల్వకుర్తి మైనార్టీ బాలికల గురుకులలో ఉద్యోగ దరఖాస్తులకు ఆహ్వానం...

కల్వకుర్తి జనవరి 23 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం):-కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు పిజిటి బయో సైన్స్,టీజీటీ సైన్స్ పోస్టులకు అర్హత ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళా అభ్యర్థినిల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్మయి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీజీటీ బయోసైన్స్ పోస్టుకు సంబంధిత సబ్జెక్టులో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది బీఈడీ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు అర్హులని తెలిపారు.టీజీటీ సైన్స్ పోస్టుకు సంబంధిత సబ్జెక్టు డిగ్రీతో పాటు బీఈడీ పూర్తిచేసి టెట్ పరీక్ష పాసైన మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు.పూర్తి అర్హత ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళ అభ్యర్థినిలు ఈనెల 30వ తేదీ లోపు కల్వకుర్తి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 7331170833 , 9666959372 ఫోన్ నెంబర్లపై సంప్రదించగలరని ఈ సందర్భంగా ఆమె కోరారు.

సెంటు భూమి లేని పేదలందరిని అర్హులుగా గుర్తించాలి

- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 23 (నిజం చెపుతాం)గురువారం మధ్యాహ్నం పాన్గల్ మండలం గ్రామ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనన్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లాబ్ధిదారునికి అందాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై అధికారులతో మాట్లాడుతూ కొంతమంది కూలీలు ఎక్కువ కూలీ వస్తుందని ఉపాధి హామీ పనిలో కాకుండా బయట పనికి పోవచ్చని అంతమాత్రాన వారిని అనర్హులుగా చెప్పలేమని చెప్పారు.అందువల్ల ఉపాధి హామీలో కూలీ, జాబ్ కార్డుకు సంబంధం లేకుండా సెంటు భూమి లేని కూలీ లకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా గుర్తించాలని ఆదేశించారు.బయట ఎవరో చెప్పే మాటలు, దుష్ప్రచారాలను నమ్మవద్దని, ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా, రేషన్ కార్డులు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ మంజూరు చేయడం జరుగుతుందనీ తెలియజేశారు. పిల్లలకు బాగా చదివించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి వసతులు, నాణ్యమైన విద్యా అందించడం జరుగుతుంది కాబట్టి ప్రైవేట్ పాఠశాలలకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు.పౌష్టికాహారంతో పాటు కనీస వ్యాయామం చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.అనంతరం 61 మంది కళ్యాణ లక్ష్మి, 2 శాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు అందరినీ గుర్తించడమే గ్రామ సభ ముఖ్య ఉద్దేశ్యమని, గ్రామ సభ అనేది చాలా బలమైన వేదిక అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పాన్ గల్ గ్రామంలో ఇటీవల చేసిన రైతు రుణమాఫీ లో 658 మంది రైతులకు 5.30 కోట్ల రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. రైతు భరోసా కింద 25 ఎకరాల భూమిని వ్యవసాయ యోగ్యత లేని భూమి గా గుర్తించినట్లు తెలియజేశారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, ప్రత్యేక అధికారి ఉమాదేవి, తహసిల్దార్, ఎంపీడీఓ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు .

ఉగాది నుంచి రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ

- వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 23 (నిజం చెపుతాం)ప్రజా పాలన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవు.కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా చేసుకోవచ్చు.ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.రానున్న ఉగాది పండుగ నుంచి రేషన్ షాపుల ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయబడతాయని రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లు పేర్కొన్నారు. వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం సల్కేలాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీనే శ్రీరామరక్ష.నిరుపేదలకు అండగా నిలిచి ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి అందేలా చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించారని మంత్రి పేర్కొన్నారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల ఫలాలు ప్రతి ఇంటికి అందుతాయని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మంత్రి సూచించారు.అధికారులు తయారుచేసిన జాబితాలో తమ పేరు లేదని ఎవరూ నిరాశ చెందరాదని, ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసుకో వచ్చునని ఇందుకు సంబంధించి ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేసిందని, తమ దరఖాస్తులను ఆ నెంబర్కు పంపించవచ్చునని మంత్రి సూచించారు.175 కోట్ల రూపాయలతో 3500 ఇండ్లను కేవలం వనపర్తి నియోజకవర్గానికి ప్రభుత్వం మంజూరు చేసిందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని ఆయన అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటివరకు 16 మంది ముఖ్యమంత్రులు పాలన కొనసాగించారని 64 సంవత్సరాల లో చేయలేని అప్పును కేవలం 10 సంవత్సరాల్లో టిఆర్ఎస్ పార్టీ ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని మంత్రి వివరించారు.రాయితీ పై సిలిండర్లు రాని అంశంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశ నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి రాయితీ సిలిండర్లు అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందించేలా అధికారులు పనిచేయాలని అర్హులైన లబ్ధిదారులను కాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అధికారులను హెచ్చరించారు.తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అనవసరమైన ఖర్చులు పెట్టకుండా పిల్లల భవిష్యత్తుకు ఉపయోగించాలన్నారు.మామిడిమడ గ్రామ హరిత హోటల్ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల కలెక్టర్, జిల్లా అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- వనపర్తి ఆర్టీవో మానస

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 23 (నిజం చెపుతాం)క్రీడలు మానవ జీవితానికి విజయ రహస్యాలు,విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి – విద్యార్థులకు ఆర్టీవో మానస విజ్ఞప్తి,విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా మానవ జీవితానికి విజయ రహస్యాలు అని వనపర్తి ఆర్టీవో మానస అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ లో రిపబ్లిక్ డే పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీవో మానస హాజరయ్యారు. కబడి, కోకో క్రీడలను ఆమె ప్రారంభించి ఇరు జట్ల కెప్టెన్లను పిలిచి టాస్ వేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో విద్యార్థులు రాణించాలని, చదువుతోపాటు క్రీడల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల గొప్పతనం గురించి క్రీడాకారులు తమ జీవితంలో సాధించిన విజయాలపై విద్యార్థులకు వివరించారు. మదర్స్ ల్యాప్ హైస్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థుల జీవితాలను అద్భుతంగా తీర్చిదిద్దే వికాస కేంద్రాలని అన్నారు. ప్రతిరోజు ప్రతి విద్యార్థి కొంత సమయం క్రీడల కోసం కేటాయించాలని సూచించారు. ప్రతిరోజు ఆటలు ఆడడం వల్ల విద్యార్థులు రోజంతా ఉత్సాహంగా ఉండడంతో పాటు రక్తప్రసరణ బాగా జరుగుతుందని, దీంతో చురుకుగా ఆరోగ్యంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాగా గొప్ప క్రీడాకారులు కావాలని కలలు కంటారు కానీ అలా గొప్ప ఆటగాళ్లు కావాలంటే నిరంతర సాధన చేయాలని విజ్ఞప్తి చేశారు. గొప్ప ప్రయత్నాలు చేస్తేనే ప్రపంచ స్థాయి ఆటగాళ్లలో మీరు ఒకరు కావచ్చని, చరిత్రలు అందరూ చదువుతారు కానీ కొందరు మాత్రమే చరిత్రను సృష్టిస్తారని గుర్తు చేశారు. ఇవన్నీ గొప్ప ప్రయత్నాల ద్వారానే సాధ్యమవుతుందని విద్యార్థులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా అమరజీవి గంధం చిన్న బాలయ్య సంస్మరణ సభ

- రాజకీయ నాయకులు,కవులు, ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నివాళులు..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 23 (నిజం చెపుతాం)అమరజీవి గంధం చిన్న బాలయ్య 5 వ, సంస్మరణ సభ వేడుకను గంధం చిన్న బాలయ్య ఆత్మీయ అభిమాన కమిటీ కన్వీనర్ గంధం నాగరాజు ఆధ్వర్యంలో గురువారం వనపర్తి పట్టణంలో తరుణి బంకెట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలు పార్టీల నాయకులు,వక్తలు, కవులు, కళాకారులు ముఖ్య అతిథులుగా హాజరై అమరజీవి గంధం చిన్న బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు, నాయకులు మాట్లాడుతూ, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ గంధం చిన్న బాలయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన ఆధ్యాత్మిక, సామాజిక సేవలు ప్రతి వ్యక్తికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. సామాన్య దళిత కుటుంబంలో జన్మించిన వ్యక్తి దృఢ సంకల్పంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమంది జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. కష్టాలకు భయపడకుండా తన సొంత తెలివితో జీవితంలో స్థిరపడి ఆయన చేసే సేవా కార్యక్రమాలు మానవతా విలువలకు నిదర్శనమని పేర్కొన్నారు. అడిగిన వారికి లేదనకుండా తన వంతు సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. పేదవారి కుటుంబంలో పెళ్లిళ్లు జరిగితే తాళిబొట్టు మెట్టెలు సహాయం చేసేవారనీ, నియోజకవర్గ స్థాయిలో పట్టుగొమ్మగా నిలిచిన వ్యక్తి జిల్లా స్థాయిలో చాలామందికి గ్రామ వార్డు మెంబర్ నుండి శాసనసభ్యులు పార్లమెంటు సభ్యుల వరకు తోచిన రీతిలో ఆర్థిక సహాయంతో పాటు అమృతం లాంటి మనసును పంచిన వ్యక్తి. ఆయన సహాయంతో, ఆయన స్ఫూర్తితో ముందుకు నడిచారని పేర్కొన్నారు. నిరక్షారసుడైన లేబర్ మేస్త్రి గా కాంట్రాక్టర్లతో అత్యంత సన్నిహితంగా ఉంటూ తనతో పాటు ఉన్న మేస్త్రీలకు అండగా నిలిచారు. వనపర్తి పట్టణంలో ఎన్నో రాజకీయ అవంతరాలు సృష్టించిన స్వతహాగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మొట్టమొదటగా ఎంతో ఉన్నత ఆశయంతో ఆయన ఏర్పాటు చేశారు. అంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు. ఆయన విగ్రహాన్ని వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేయాలని రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు, ప్రజలు కోరారు. కార్యక్రమంలో ప్రముఖ కవి జనజ్వాల, గాయకులు కవి ఎం ఎ సత్తార్, ప్రజా వైద్యశాల డాక్టర్ మురళీధర్, డాక్టర్ భగవంతు, నాగర్ కర్నూల్ టిడిపి అధ్యక్షులు బి రాములు, బిఆర్ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, జిల్లా బిజెపి అధ్యక్షులు సబిరెడ్డి వెంకట్రెడ్డి, దళిత అభివృద్ధి సంఘం సి చిరంజీవి, తాడిపర్తి మాజీ సర్పంచ్ జోగు శాంతన్న, టిడిపి నాయకులు డి బాలరాజు, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజనగరం రాజేష్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు సాయిలీల, ధర్మసమాజ్ పార్టీ ఎల్లయ్య, పి ఎం పి అధ్యక్షులు డాక్టర్ గంధం ప్రసాద్, మాజీ సర్పంచ్ గోర్ల రాములు, మైనార్టీ నాయకులు రహీం, మాజీ సర్పంచ్ కురుమయ్య, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు...

కల్వకుర్తి తలకొండపల్లి జనవరి 23 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం):- తలకొండపల్లి మండలం కేంద్రంలో భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు సాయి శాస్త్ర పాఠశాల విద్యార్థుల కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది .పద్మ అనిల్ ముదిరాజ్ బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు ఆజాద్ హింద్ పౌజ్ వ్యవస్థాపకులు మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వాతంత్రం ఇస్తా, భారత మాత దాస్య సంకెళ్లు విముక్తికై ప్రతి భారతియుడు సమర యోధుడిలా పోరాడాలని పిలుపు నిచ్చిన గొప్ప వీరుడు నేడు మనం ఇంత స్వేచ్ఛగా జీవిస్తూ ఉన్నమంటే దానికి ప్రధానమైనవడు నేతాజీ . భారతీయులకు ఎంతో మందికీ స్ఫూర్తినిస్తూ యువతను చైతన్యం చేస్తూ దేశకీ సైనికులా కవచంలా తీర్చి దిద్దిన వీరుడు నేతాజీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పద్మ అనిల్ ముదిరాజ్ బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ , శ్రీను యాదవ్,బీజేపీ, బీజేవైఎం నాయకులు రమేష్, శ్రీహరి, మధు, కుమార్,మణికంఠ, పాఠశాల టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ లో నిర్వహించిన వార్డు సభలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహెద్

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ జనవరి 23 (నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో 19 వ వార్డు కౌన్సిలర్,మున్సిపల్ వైస్ చైర్మన్,షాహెద్ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అలాగే మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ మహమూద్ పాల్గొని మన ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సంక్షేమ పథకాల సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక వివరాలు కొత్తగా దరఖాస్తు చేసుకునే వారి నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. అలాగే రేషన్ కార్డు లకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ఇంతటితో పూర్తయినట్టుగా కాదు దరఖాస్తులను నిరంతర ప్రక్రియ కింద మళ్ళీ కూడా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

ఆడపిల్లల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 23 (నిజం చెపుతాం)కేంద్ర ప్రభుత్వం బాలికల అభ్యున్నతికి "బేటి బచావో బేటి పడావో" కార్యక్రమం ప్రారంభించి జనవరి 22వ తేదీకి పదేళ్లు పూర్తయిన సందర్భంగా మార్చి 8వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా, గురువారం కలెక్టరేట్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా, బేటి బచావో బేటి పడావో కార్యక్రమానికి సంబంధించి వాల్ పోస్టర్లను కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నుంచి వెంకటేశ్వర్లు తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని చెప్పారు. బాలికల ఎదుగుదలకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి, జిల్లా వైద్య శాఖ అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యూపిఎస్సి సివిల్స్ నోటిఫికేషన్ విడుదల

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా):సివిల్ సర్వీసెస్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఉద్యోగాలకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపిఎస్సి) నోటిఫికేషన్లు విడుదల చేసింది. దీని ద్వారా అఖిల భారత సర్వీసుల పరిధిలో 979 పోస్టులు, ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ పరిధిలో మరో 150 పోస్టులను భర్తీ చేయనుంది. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 11 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారు. సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష మే 25నజరగనుంది.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

బాపట్ల (నిజం చెపుతాం)తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ,విద్య శాఖల మంత్రి వర్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో బాపట్ల బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ , టిడిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి ,బాపట్ల పట్టణ అధ్యక్షులు గొల్లపల శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పార్వతీపురం, జనవరి 23(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచన మేరకు నియోజకవర్గ కేంద్రంలో ముందుగా కేక్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం వృద్ధ ఆశ్రమంలోని వారికి పండ్లు పంపిణీ చేశారు. బైపాస్ రోడ్ లోని శిరిడి సాయి మందిరంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తున్న మంత్రి లోకేష్ మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు శక్తిని ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ ఈ కార్యక్రమంలో పట్టణ, మండల టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు

తూర్పుగోదావరి జిల్లా(అనపర్తి) జనవరి 23 నిజం చెప్తా న్యూస్ మంత్రివర్యులు "నారా లోకేష్ జన్మ దినోత్సవం" సందర్భంగా "రక్త దాన" శిబిరాన్ని ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి.

అనపర్తి మండల పొలమూరు శ్రీదేవి ఫంక్షన్ హాల్ లో విద్య,మానవ వనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మ దినోత్సవం సందర్భంగా "రక్త దాన శిబిరం" ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మరియు యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి.విద్య,మానవ వనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మ దినోత్సవం సందర్భంగా "రక్త దాన%శీ%" చేసిన యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి.లోకేష్ జన్మ దినోత్సవం సందర్భంగా అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, తెలుగు మహిళలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి.రక్త దానం చేసిన వారికి ఎన్టీఆర్ మెమొరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ ను అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మరియు యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు,అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు,అనపర్తి మండలం ఎన్డీఏ నాయకులు,పొలమూరు గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు) జనవరి 23 :-.. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్ ముమ్మిడివరం ఫౌండేషన్ అధ్యక్షులు అంగాన్ని శేషగిరి వర్మ రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు ఎన్టీఆర్ సీనియర్ అభిమాని మండపాక వీర వెంకట సత్యనారాయణ ఆటో యూనియన్ రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయిబాబా గుడిలో లోకేష్ పేరు మీద పూజలు అభిషేకాలు చేయించి అనంతరం అభిమానులకు లడ్డూలు పంపిణీ చేశారు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ పార్టీ ఆఫీసులో నారా లోకేష్ బర్త్డే సందర్భంగా కేక్ ని కట్ చేసి ఫౌండేషన్ ఏర్పర్చిన అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ 972 వ రోజు పేదలకు భారీ ఎత్తున బిర్యానీ పంపిణీ చేశారుఅదేవిధంగా పేదలకు చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల దుప్పట్లు పంపిణీ చేశారు.రేకాడి లక్ష్మి భర్త రేకాడి నాగబాబు క్యాన్సరు వల్ల ట్రీట్మెంట్ కొరకు నగదు పంపిణీ చేశారు అదేవిధంగా ముమ్మిడివరం అంగాన్ని శేషగిరి వర్మ లోకేష్ జన్మదిన శుభ సందర్భంగా పేద మహిళ కంటి ఆపరేషన్కు 15 వేల రూపాయలు సహాయం చేసి ఆపరేషన్ చేయించారు

అలుపెరుగని నాయకుడు "లోకేష్"...

- "యువగళం"తో అధికారంలోకి తేదేపా..

- క్లిష్ట పరిస్థితుల్లో లోకేష్ నాయకత్వం అమోఘం..

- కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే "పిల్లి"

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో (రామరాజు) జనవరి 23:-..ఎన్నికలకు ముందు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలను పొందిన నాయకుడు, మంత్రి నారా లోకేష్ అని కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి అనంత లక్ష్మి పేర్కొన్నారు.వలసపాకలలోని తమ నివాసంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులమధ్య మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖామంత్రి , తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ...కుప్పంలో గత ఏడాది జనవరి 27న లోకేష్ యువ గళం పాదయాత్ర ప్రారంభించారన్నారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజక వర్గాలు,2028 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు పాదయాత్ర చేసి 3,132 కిలో మీటర్లు నడిచారన్నారు. అలుపనేది లేకుండా పాదయాత్ర లో అడుగడుగునా ప్రజల సమస్యలు వింటూ ప్రతీ ఒక్కరి సమస్యను నమోదు చేసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. అక్రమ కేసులు బనాయించి అధినేత చంద్రబాబు ను అరెస్టు చేసినప్పుడు పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరిచి దిశానిర్దేశం చేసిన తీరు అమోఘమని కొనియాడారు.ప్రజా దర్బార్ ద్వారా ఎన్నో సమస్యలు పరిస్కరిస్తున్నారని ప్రజాదర్బార్ ద్వారా మిగతా పార్టీలకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి లోకేష్ యువ గళం పాదయాత్ర ముఖ్యకారణమని అన్నారు.పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కొంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నరని లోకేష్ ఆధ్వర్యంలో చేపట్టిన తెదేపా సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో కోటి కి పైగా సభ్యత్వాలు నమోదు చేసి వారందరికీ ఒకే ధపాలో బీమా ను క్లెయిమ్ చేయించి తండ్రికి తగ్గ తనయుడిగా తాతకు తగ్గ మనవడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఐటీ, విద్యా వ్యవస్థలో మార్పుకు శ్రీకారం చుట్టిన ఘనత లోకేష్ కి దక్కిందన్నారు. అనంతరం కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టబద్రుల ఎంఎల్సి ఎన్నికలపై అవగాహన సదస్సు, నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, కేకు కటింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

వచ్చే లోకేష్ పుట్టిన రోజును అధికార హోదాలో కటకం శెట్టి బాబీ నిర్వహించాలి..

- రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో (రామరాజు) జనసేన 23 :-....తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కాకినాడ రూరల్ టిడిపి కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) ఆధ్వర్యంలో సర్పవరం జంక్షన్ స్పందన ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ సౌజన్యంతో నాయకులు కార్యకర్తలు మెగా రక్త ధన శిబిరం లో రక్తం దానం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ , జన సేన నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ ప్రతి ఏడాది నారా లోకేష్ పుట్టిన రోజున కటకం శెట్టి బాబీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, రక్త దాన శిబిరాలు, ఆటో సోదరులకు ఖాకీ చొక్కలు , మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నారన్నారు. వచ్చే ఏడాది లోకేష్ పుట్టిన రోజుని కటకం శెట్టి బాబీ అధికార హోదాలో నిర్వహించాలని ఆకాక్షించారు. అనంతరం కటకం శెట్టి వెంకట ప్రభాకర్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా లోకేష్ పుట్టిన రోజు న రోటరీ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఇప్పటివరకు మూడువేల యూనిట్ల రక్తాన్ని అందించామని, నారా లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు కరెడ్ల గోవిందు, బండారు మురళీ, టిడిపి మండల అధ్యక్షులు సీతయ్య దొర, గౌడ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, తాటికల వీరబాబు,కరప మాజీ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస్, కాకర్లపల్లి చలపతి, గుడాల లోవరాజు, దాసరి దొరబాబు, మార్కండేయులు, సత్తిబాబు, కర్రీ శ్రీను,చిట్టిబాబు, ఏటుకూరి నాగమణి, లావణ్య,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కర్నూల్ జిల్లాలో పర్యటించిన 20 సూత్రాలు అమలు చైర్మన్

- పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళిన బిజెపి నాయకులు...

అదోని జనవరి 23 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కర్నూలు జిల్లాకు మొట్టమొదటి సారిగా 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ దినకర్ వస్తున్న సందర్భంగా ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ఆదేశాల మేరకు బిజెపి నాయకులు బడాయి పంపాపతి మరియు వెల్లాల మధుసూదనశర్మ ఆధ్వర్యంలో ఆయనను స్వాగతం పలకడంతో పాటుగా జిల్లాలో జరిగే సమీక్షా సమావేశంలో పాల్గొనుటకు పెద్ద సంఖ్యలో వాహనాలలో బిజెపి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్ళడం జరిగింది .ఈ కార్యక్రమములో మున్సిపల్ కౌన్సిలర్లు వెల్లాల లలితమ్మ, చిన్న, ఎవి సురేష్, సర్పంచులు ధనాపురం చంద్ర, చిన్న పెండేకల్లు చిలక జయరాం, నాగలాపురం వీరారెడ్డి, బిజెపి నాయకులు కల్లుపోతుల సురేష్, రంగన్న యాదవ్, నూర్జహాన్, పరుశు రాం,నకులరాజు, చిరంజీవి,అయ్యప్ప, మాజీ ఎంపిటిసి గోనబావి గోవిందు,గోనబావి రాముడు మొదలైన వారు ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన..

- నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు) జనవరి 23:- ...ప్రజాసమస్యల పరిష్కారం, పారిశుధ్య పనుల తనిఖీల్లో భాగంగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ గురువారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. నగరంలోని పీఆర్ కళాశాల రోడ్డులోని శాంతినివాస్ లాడ్జి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో పారశుధ్య పనులను పరిశీలించారు. రోడ్లపై చెత్త తొలగింపు, రహదారులు, డ్రెయిన్లు శు భ్రపరచడం, సిల్ట్ తొలగింపు పనులను పరిశీలించారు. చెత్త, మురుగునీరు నిలిచిపోకుండా చూడాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ నంబి నర్సింహయ్య ఆశయ సాధనకు కామ్రేడ్స్ కృషి చేయాలి

-ఏపిఆర్సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు...

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా): ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఐ (ఎం.ఎల్)జనశక్తి రాష్ట్ర నాయకులు కామ్రేడ్ నంబి నరసింహాయ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం, జగ్గంపేట శివారు, రంగవల్లి నగర్ లో ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు నేతృత్వంలో సంఘం శ్రేణులు కామ్రేడ్ నమ్మి నరసింహయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ నంబి నర్సింహయ్య తను నమ్మిన సిద్ధాంతం కోసం, పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మాహనియుడన్నారు. భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగిన పోరాటంలో ఎర్రజెండా చేతపట్టి చనిపోయేంతవరకు విడిచిపెట్టలేదన్నారు. తమ కుటుంబం అంతా ప్రజల కోసం అంకితమయ్యారని, తన కుమారుడు ప్రజల కోసం ప్రాణాలర్పించారని కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వా లు నేడు ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాల అవలంబిస్తూ కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తున్నారన్నారు. ప్రజల కోసం పోరాడుతున్న అనేకమంది ని అక్రమ కేసులు, నిర్బంధాలు, ఎన్కౌంటర్లతో అణిచివేస్తున్నారని ఆరోపించారు. దేశంలో దోపిడి, పీడన,అసమానతలు పోకుండా ఉద్యమాల్ని అంతం చేయలేరు అన్నారు. ప్రజలు గమనించాలని, అధిక ధరలు, నిరుద్యోగం, అసమానతలు వంటి సమస్యలు పరిష్కారం కోసం ప్రజల పోరాడాలని, పోరాడే వారికి మద్దతుగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏపీఆర్సిఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, డివిజన్ నాయకులు దేశేట్టి సురేష్, డాన్ శ్రీను, కొండేపూడి మంగమ్మ, అర్జున్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

- ఘనంగా నిర్వహించిన ..... తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో మాజీ సైనికులు

స్వాతంత్ర్య సమర యోధులలో అగ్రగణ్యుడు, అజాద్ హింద్ ఫౌజ్ సృష్టికర్త, తిరుగులేని యోధునిగా భారతీయుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని దేశానికి శాశ్వత నేతాజీ గా పిలువబడే నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి సందర్భంగా బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం లోని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో మాజీ సైనికులు ఘనంగా నిర్వహించారు. అమర వీరుడు సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించి, వారి వీరోచిత పోరాటాలను స్మరించుకుంటూ సైనికులు సెల్యూట్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమర యోధునిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ అఖండ భారత దేశానికి అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు మీ భవిష్యత్తు కు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అనే ఉద్వేగభరితమైన పిలుపునిచ్చి దేశంలోని యువతను ఉద్యమం వైపు ఆకర్షించడంలో సఫలమైన మహా నేత నేతాజీ అని తెలియ జేశారు. ఆ రోజుల్లోనే జపాన్ జర్మనీ దేశాధినేతల తో స్నేహాలు ఏర్పరుచుకొని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటానికి ఆజాద్ హింద్ ఫౌజ్ అనే విశాలమైన సైన్యాన్ని తయారు చేసి బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన భారతీయ ధీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్యాగాలను భావితరాలు కూడా గుర్తుంచుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. అంతిమంగా భారతీయులు అందరికీ మరణం లేని మహా నేత, నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి శుభా కాంక్షలు తెలియ జేసి జేజేలు పలికారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, కె ఆంజనేయులు, షేక్ నిజాముద్దీన్, డి వెంకటేశ్వర్లు, పసుపులేటి ప్రసాద్, బసివి రెడ్డి, పిట్టి సింగా రెడ్డి, రుక్మధర రావు మొదలగు వారు పాల్గొన్నారు.

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో(రామరాజు) జనవరి 23:-..కాకినాడ జగన్నాధపురం 23వ డివిజన్ లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ మున్సిపల్ ప్రైమరీ స్కూల్లో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ముసల గంటి సురేష్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కొక్కిలిగడ్డ గంగరాజు

అధ్యక్షతన సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి కార్యక్రమాన్ని స్కూల్ పిల్లల సమక్షంలో నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి పార్టీ కాకినాడ జిల్లా నూతన అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని సుభాష్ చంద్రబోస్ ధైర్య సాహసాన్ని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని మిఠాయిలు పంచి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు విజయరౌతూ నాగేశ్వరరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశ్వనాథపల్లి శ్రీనివాసరాజు సంఘాని సత్యం మండల ప్రధాన కార్యదర్శి వంకా మాలతి పైడా రవీంద్ర సోడిశెట్టి రమేష్ బాబు ఫె%శీ%డం బాబ్జి మేడా పర్వేశ్వరరావు కాదా మూర్తి అనపర్తి వెంకటేష్ ఘంటసాల గోవింద్ గౌతు చిన్న దొడ్డి వీరేంద్ర సంగాడి నాగరాజు అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు

కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో (రామరాజు) జనవరి 23:-.....నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని గురువారం పిఠాపురం స్థానిక ఆర్ ఆర్ బి



హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి కేశవరావు అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి కేశవరావు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో పోరాడి బ్రిటిష్ వారిని గడగడలాడించాడని, భారత ప్రజల స్ఫూర్తి కెరటం అని,తన జీవితం చివర్లో ఏమయ్యారో తెలియని పరిస్థితి ఏర్పడిందని, నేతాజీ బాబాయి అనే బిరుదు తో ఉంటూ, అనేక ఆజాద్ హిందు పౌజ్ వ్యవస్థాపక సంస్థలను నెలకొల్పి తనదైన శైలిలో పోరాడారని తెలియజేశారు. ఆయన ఎప్పుడూ మిలటరీ దుస్తులతో ఉండేవారని తెలియ జేశారు. చివరగా జయంతి మాత్రమే ఉండి వర్ధంతి లేని ఏకైక భారతదేశ నాయకుడు మన నేతాజీ సుభాష్ చంద్రబోస్ మాత్రమే అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డివి కాశీవిశ్వనాథం తెలియజేశారు. భరతమాత ముద్దుబిడ్డ మరియు మరణం లేని దేశభక్తుడని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ వి.రాజేంద్రప్రసాద్, లైబ్రరీ సైన్స్ లెక్చరర్ ఎండి హుస్సేన్, ఆఫీస్ ఇంచార్జ్ పల్లా సురేష్ కుమార్, ఎన్.మహాలక్ష్మి,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ వినియోగదారులకు ట్రాయ్ కొత్త రూలు

- కేవలం రూ.20లకే 30 రోజుల చెల్లుబాటు..

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా):జియో , ఎయిర్టెల్, విఐ కూడా తమ వెబ్‌సైట్‌లో ట్రాయ్ కొత్త రూలు నియమానికి సంబంధించిన సమాచారాన్ని అందించాయి. ఎయిర్‌టెల్ నిబంధనలు, షరతుల పేజీలో 90 రోజుల పాటు ఏదైనా సేవను ఉపయోగించకపోతే, దాని కనీస బ్యాలెన్స్ రూ. 20 లేకపోతే, దాని సర్వీస్ డియాక్టివేట్ అవుతుందని తెలిపింది. ఏదైనా సిమ్ కార్డ్‌ని యాక్టివ్‌గా ఉంచడానికి, వినియోగదారులు ప్రతి నెలా కనీస రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికి తెలిసిందే. కానీ ఇప్పుడు ఇలా ఉండదు. కనీస రీఛార్జ్ ప్లాన్ కోసం వినియోగదారులు 28 రోజులకు దాదాపు రూ.199 ఖర్చు చేయాల్సి ఉంటుంది. అదే సమయంలో ఆపరేటర్లు కొన్ని చౌక ఎంపికలను కూడా అందిస్తారు. అయితే, ఇప్పుడు మీకు ఇది అవసరం లేదు. ట్రాయ్ టెలికాం వినియోగదారులకు గొప్ప ఉపశమనం కలిగించే నియమాన్ని అమలు చేసింది. ఈ నియమం ప్రకారం, మీరు మీ ఖాతాలో కనీస ప్రీపెయిడ్ బ్యాలెన్స్‌ని ఉంచడం ద్వారా మీ సిమ్ కార్డ్‌ని యాక్టివ్‌గా ఉంచుకోవచ్చు. ఈ కనీస ప్రీపెయిడ్ బ్యాలెన్స్ రూ. 20 మాత్రమే. మీ ఖాతాలో ఇంత డబ్బు ఉంటే, 90 రోజుల తర్వాత కూడా మీ నంబర్ యాక్టివ్‌గా ఉంటుంది. అయితే, దీనికి కొన్ని షరతులు కూడా ఉన్నాయి. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్‌ని అమలు చేసింది. ఈ పథకం అన్ని టెలికాం ఆపరేటర్లకు వర్తిస్తుంది. అంటే, మీరు జియో, ఎయిర్‌టెల్, విఐ లేదా బిఎస్ఎన్ఎల్ ఏ సేవను ఉపయోగిస్తున్నా, మీకు ఈ సదుపాయం లభిస్తుంది. ట్రాయ్ నియమాల ప్రకారం, మీరు డేటా, వాయిస్, ఎస్ఎంఎస్ లేదా మరేదైనా సేవను ఉపయోగించకపోతే, రీఛార్జ్ చేయకపోతే, మీ సిమ్ కార్డ్ 90 రోజుల తర్వాత డీయాక్టివేట్ అవుతుంది. టెలికాం ఆపరేటర్ ఆ నంబర్‌ను రిజిస్టర్ చేసి మరొక వినియోగదారుకు జారీ చేయవచ్చు. అయితే, ఇప్పుడు మీకు ఈ పరిస్థితి ఉండదు. దీని కోసం మీ ఖాతాలో కనీసం 20 రూపాయలు ఉండాలి. 90 రోజుల పాటు మీరు సిమ్ కార్డ్ నుండి ఎటువంటి కాల్ చేయకపోయినా లేదా డేటా, ఎస్ఎంఎస్ సేవలను ఉపయోగించకపోయినా, మీ ఖాతా నుండి 20 రూపాయలు కట్ అవుతాయి. అలాగే మీ సిమ్ కార్డ్ చెల్లుబాటు 30 రోజులు పెరుగుతుంది. బ్యాలెన్స్ లేకపోతే దీని తర్వాత, వచ్చే 30 రోజుల తర్వాత, మళ్లీ 20 రూపాయలు తగ్గించబడుతుంది. అలాగే చెల్లుబాటు పెరుగుతుంది. మీ ఖాతాలో డబ్బు ఉన్నంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. అంటే, మీరు కేవలం 20 రూపాయల నెలవారీ ఖర్చుతో మీ సెకండరీ సిమ్ కార్డ్‌ని యాక్టివ్‌గా ఉంచుకోవచ్చు. మీ ఖాతాలో బ్యాలెన్స్ లేకపోతే, మీరు 15 రోజుల గ్రేస్ పీరియడ్ పొందుతారు. మీరు ఈ 15 రోజులలో కూడా రీఛార్జ్ చేయకపోతే, మీ సిమ్ కార్డ్ డియాక్టివేట్ అవుతుంది. అయితే ట్రాయ్ తీసుకువచ్చిన ఈ నిబంధన కొత్తది కాదు, కానీ టెలికాం కంపెనీలు దీనిని పాటించడం లేదు. ట్రాయ్ మార్చి 2013లో ఈ నిబంధనను జారీ చేసింది. జియో , ఎయిర్టెల్ , విఐ కూడా తమ వెబ్‌సైట్‌లో ఈ నియమానికి సంబంధించిన

సమాచారాన్ని అందించాయి. ఎయిర్‌టెల్ నిబంధనలు, షరతుల పేజీలో 90 రోజుల పాటు ఏదైనా సేవను ఉపయోగించకపోతే, దాని కనీస బ్యాలెన్స్ రూ. 20 లేకపోతే, దాని సర్వీస్ డియాక్టివేట్ అవుతుందని తెలిపింది. అయితే, ఇక్కడ మీరు ఒక విషయం గమనించాలి. 20 రూపాయల బ్యాలెన్స్ కారణంగా సిమ్ యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌కమింగ్, అవుట్‌గోయింగ్ కాల్‌లు, ఎస్ఎంఎస్, ఇతర సేవల చెల్లుబాటుతో దీనికి ఎటువంటి సంబంధం లేదు. అంటే, 20 రూపాయలకు మీ సిమ్ కార్డ్ యాక్టివ్‌గా ఉంటుంది. కానీ మీరు సేవలు పొందలేరు. కనీస రీఛార్జ్ చేయకపోతే టెలికాం కంపెనీలు ఓటీపీ, ఇన్‌కమింగ్ కాల్స్ సౌకర్యాన్ని కూడా నిలిపివేస్తాయి.

ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరించాలి

బాపట్ల (నిజం చెపుతాం)జిల్లాలో ప్రజా సమస్యలపై ప్రజా ప్రతినిధులు ఇచ్చిన విన్నపాలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజా ప్రతినిధులు ఇచ్చిన విన్నపాలు పరిష్కరించడానికి తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం భూములను గుర్తించి ఫిబ్రవరి28 నాటికి నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ అవసరాల కోసం ఇచ్చి వినియోగంలో లేని భూములను తిరిగి తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో స్మశాన భూములకు అవసరమైన భూములను పరిశీలించి ప్రభత్వానికి ప్రతిపాదనలు పంపడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రు లకు అవసరమైన భూములు పరి శీలించాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు చెప్పారు. జిల్లాలో సాగునీటి కాలువల మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో త్రాగునీటి పథకాల మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. చీరాల మండలంలో ఎత్తిపోతల పథకం ద్వారా 4వేల500 ఎకరాలకు సాగునీరు అందించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు.చీరాల కుందేరు కాలువ ఆక్రమణలు పరిశీలించాలని రెవెన్యూ,డ్రైనేజీలు అధికారులను ఆదేశించారు. మోటుపల్లి వీరభద్ర స్వామి ఆయాల యాన్ని అభివృద్ధి చేయడానికి పరిశీలించాలని దేవాదాయ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.జాతీయ రహదారుల భూసేకరణలో నష్టపోయిన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని అధికారులకు చెప్పారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్

ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ కృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్ కు పార్కింగ్ కు ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలి

- పౌరసంక్షేమ సంఘం

కాకినాడ, జనవరి 23 (నిజం ప్రతినిధి):కాకినాడ జిల్లా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి ప్రత్యేక పార్కింగ్ ప్రణాళిక చేపట్టాలని పౌరసంక్షేమసంఘం డిమాండ్ చేసింది. జి జి హెచ్ వెనుక పాత బస్ స్టాండ్ రహదారిలో టి బి ఆసుపత్రి వద్ద విశాలప్రభుత్వ స్థలం వున్నందున సైకిళ్ళు మోపెడ్లు కార్లు పార్కింగ్ చేసుకునే ఏర్పాటు చేసి ఆ ప్రదేశం నుండి వాహనదారులు ఆసుపత్రి లోపలికి నడిచి వెళ్ళే విధంగా రైల్వే స్టేషన్ తరహాలో రోడ్ మార్గంలో ఫుట్ పాత్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మూడు జిల్లాలుగా విభజన జరిగినప్పటికీ జిల్లా ఆసుపత్రి వికేంద్రీకరణ జరగలేదన్నారు. ఆవరణ యావత్తూ భవనాలతో కిక్కిరిసి పోయినందున పార్కింగ్ తో వాయు కాలుష్యం ఎక్కువ య్యిందన్నారు. రోగులకు అనారోగ్యం పెంచుతున్న దుస్థితి వుందన్నారు. ఆసుపత్రి బయట పార్కింగ్ లో నిలుపుకునే వాహనా లకు భద్రత లేదన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేపట్టడం ద్వారానే సాధ్యం కాగలదన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ జిల్లా కలెక్టర్ మెరుగైన వసతుల కోసం ఆధునిక సౌకర్యాలకు తగిన నిర్ణయాలు తీసుకోవాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు కోరారు.

విద్యార్థులలో " యాంటీ డ్రగ్ అవేర్నెస్ " పై అవగాహన కార్యక్రమం

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, మల్లం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పిఠాపురం రూరల్ ఎస్ఐ గుణశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు " యాంటీ డ్రగ్ అవేర్నెస్ " పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ (ఐపిఎస్) ఆదేశాల మేరకు విద్యార్థులకు ఏంటి డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం చేపట్టామని పిఠాపురం రూరల్ ఎస్ఐ గుణశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయని విద్యార్థులకు ఉద్బోధించారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, విద్యపై శ్రద్ధ ఉంచి ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండీ సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయన్నారు. మత్తు పదార్థాల వల్ల, నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుందని గుణశేఖర్ విద్యార్థులకు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని %ూ ×% తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితులలో సైబర్ మోసాల పట్ల అవగాహన ముఖ్యమని... పలు సైబర్ మోసాల గురించి విద్యార్థులలోకు వివరించి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. అనంతరం ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు సైబర్ మోసాల పట్ల అవగాహన చేసే క్యాలెండర్లను పాఠశాలలో ప్రదర్శింపజేసి విద్యార్థులకు అందజేశారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్క తో మారబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి, జనవరీ 23 (నిజం చెపుతాం) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లోని బీ ఆర్ ఎస్ యువ నాయకుడు గ్రేటర్ హైదరాబాద్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ తన కార్యకర్తల తో కలిసి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రం సందర్భంగా గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్క తో పాలుగోన్నారు . గిరిప్రదక్షిణ అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్కతో కలిసి పాల్గొన్నారు.

బాపట్ల పురపాలక సంఘం పరిధిలో పలు వార్డులు పరిశీలన చేసిన బాపట్ల మున్సిపల్ కమిషనర్

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో మునిసిపల్ కమిషనర్ .జి.రఘునాథరెడ్డిపర్యటించారు.తెల్లవారుజామున 5 గంటలకు త్రవ్వ కాలవ వద్ద ఉన్న పారిశుద్ధ్య కార్మికుల విధుల హాజరు పట్టిని తనిఖీ చేసి కొన్ని సూచనలు చేశారు. డోర్ టు డోర్ కలెక్షన్ తప్పనిసరిగా చేయాలన్నారు.అన్నా కాంటీన్ ను పరిశీలించి ఆహారం రుచి,నాణ్యత పరిశీలించారు. క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు.స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలన్నారు. అనంతరం కార్యాలయము నందు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.పారిశుద్ధ్య మెరుగుదలకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు.ప్రధాన డ్రైనేజీలు నందు అంతర్గత డ్రైనేజీల నందు పూడిక పనులు వేగవంతం చేయాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ ప్రతిరోజు చేయాలన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

- శంబర జాతరకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి - కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, జనవరి 23(నిజం చెపుతాం ప్రతినిధి) : శంబర జాతరకు ఏర్పాట్లు పక్కాగా, వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జనవరి 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించే శంబర పోలమాంబ జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం శంబర జాతరను రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. శంబర పోలమాంబ జాతర ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రసిద్ధి చెందిన పండుగ. జిల్లా కలెక్టర్ సమావేశంలో మాట్లాడుతూ జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి అడుగు పకడ్బందీగా వేయాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటి సరఫరాలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఆయన అన్నారు. తాగు నీటి సరఫరా కొరత లేకుండా చూడాలని, అవసరమగు పైప్ లైన్లు ముందుగా వేసి నిరంతర సరఫరా ఉండాలని ఆయన ఆదేశించారు. మరుగుదొడ్లు కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన స్పష్టం చేశారు. తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో సరైన పర్యవేక్షణ ఉండాలని ఆయన చెప్పారు. భక్తుల నడక మార్గంలోను, క్యూ లైన్ లకు వెళ్లే దారిలోనూ ఎటువంటి ఆటంకం ఉండరాదని ఆయన అన్నారు. చిల్లర దుకాణాలు ఏర్పాటుకు కొన్ని స్థలాలు గుర్తించి అచ్చట ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. నడక దారిలో ఎక్కడా అడ్డంగా దుకాణాలు ఉండరాదని ఆయన ఆదేశించారు. పారిశుధ్యం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని అన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ప్రజలు పోలమాంబ దర్శనం చేసుకునేందుకు ప్రజా రవాణా శాఖ తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూలైన్లు, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని, ఆలయానికి ఆనుకుని ఉన్న గోముఖి నది వద్ద స్నానాలు, వంటలు చేపట్టడంపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. పోలీసులు బందోబస్తు, కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డు నిర్వహణ పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకుండా చూడాలని ఆదేశించారు. జాతర చూసేందుకు ప్రజలు ఎక్కే ఏనుగు కొండ వద్ద ప్రాణాలను రక్షించే ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రదర్శన శాలలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు

పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఏ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతీ యువకులకు ఒక సదవకాశం. .. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల నియోజకవర్గ నిరుద్యోగ యువతి, యువకులకు సువర్ణవకాశం బాపట్ల ఎమ్మెల్యే, వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ సౌజన్యంతో ఈనెల 31 వ తారీకు మెగా జాబ్ మేళా పోస్టర్ ని ఆవిష్కరించిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

ఘట్ కేసర్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 23, (నిజం చెబుతాం)ఘట్ కేసర్ పట్టణంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు-ఆజాద్ హింద్ పౌజ్ వ్యవస్థాపకులు స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి నిర్వహించారు. కేవిఆర్ఆర్ గార్డెన్ లో మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు కె.కరుణాకర్, మున్సిపల్ యువమోర్చ అధ్యక్షులు కె.విక్రాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, బూత్ అధ్యక్షురాలు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

హోమియోపతి కాలేజీ స్టూడెంట్ చౌహాన్ సాయి కిరణ్ మిస్సింగ్, ఉప్పల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 23 (నిజం చెబుతాం) చవాన్ సాయి కిరణ్ (20) రామంతపూర్ హోమియోపతి కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు, సంక్రాంతి పండుగకు సొంత గ్రామం కొత్తగూడ (విలేజ్),భజరహత్రన్ (మండలం), అదిలాబాదు (డిస్ట్రిక్ట్) వెళ్ళినాడు తిరిగి సెలవులు అనంతరం రామంతపూర్ లోని హోమియోపతి కాలేజ్ కి ఎదురుగా ఉన్న శివశ్రీ హాస్టల్లో 21న ఉదయము తన తండ్రి అయిన పండిత్ సాయికిరణ్ ను జాయిన్ చేసి అదిలాబాద్ వెళ్ళిపోయాడు సాయికిరణ్ ఫోన్ నెంబర్ 799580956 అదే రోజు సాయంత్రం 4గంటలకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చినది, అప్పటినుండి ఇప్పటివరకు ఫోన్ ఆన్ కాలేదు కాలేజీ హాస్టల్ లో అతని గురించి అడగగా ఎటువంటి సమాచారం లేదు, కాబట్టి సాయి కిరణ్ తండ్రి పండిత్ ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు,మిస్సినా సాయికిరణ్ వివరాలు ఎత్తు 5:8 అడుగులు కలర్ తెలుపు కోలా ముఖం బ్లాక్ టీ షర్ట్ గ్రే కలర్ పాయింట్ ఎవరికైనా ఆచూకీ తెలిసిన ఉప్పల్ పోలోసులకు తెలియజేయని మనవి చేస్తున్నాము

ప్రభుత్వ పథకాల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలన్న రెడ్డి గారి దేవేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 23 (నిజం చెబుతాం)బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులురెడ్డిగారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆంజనేయులును కలిసి ప్రభుత్వ పథకాల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో గానీ కొత్త రేషన్ కార్డ్ ల విషయంలో అర్హులందరికీ అందేలా చూడాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది, సానుకూలంగా స్పందించిన కమిషనర్ ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే పథకాలకు సంబంధించిన కార్యాచరణ చేపట్టుతమని ప్రస్తుతం ఇంటి ఇంటి సర్వే జరుగుతుంది తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి ఏసూరి యాదగిరి,రేవెల్లి రాజు సింగారం కార్తీక్ ,వర్కల రాజేందర్ గౌడ్, గొరిగే వెంకటేష్, బోరంపేట మురళి, ఈదులకంటి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయి ఆందోళన చెందవద్దు

- సిర్గాపూర్ మండలరెవిన్యూ అధికారి ఉమా శెంకర్

సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిది తుక్కారెడ్డి జనవరి 23 (నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల హామీల ప్రకారం అర్హులైనప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని సిర్గాపూర్ మండల తహసీల్దార్ ఉమా శెంకర్ అన్నారు. మంగళవారం నాడు మండలంలోని పోట్ పల్లి లో నిర్వహించిన గ్రామసభలో అయన పాలొగొనీ ప్రజాపాలన ధరకాస్థులు. కొత్త రేషన్ కార్డులు. లబ్దిదారుల వివరాలు తెలిపిన నూతన ధరకాస్థులు తీసుకున్నారు. ఈ సందర్భంగా అయన గ్రామస్థులతో మాట్లాడుతు అసలైన లబ్దిదారులకు ప్రభుత్య సంక్షేమ పథకాలు అందుతాయానీ ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు.ఈ సందర్భంగా నూతన ధరకాస్థులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్. వ్యవసాయ విస్తీర్ణ అధికారి సమతారెడ్డి. టీ. ఏ రమేష్ మాజీ ప్రజాప్రతినిధులు. గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేలో ఎటువంటి అవకతవకలు జరిగినా కఠిన చర్యలు చేపడతాం,కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 23 (నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డ్ ఇంటింటి సర్వే ను జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి పలు కాలనీలో బస్తీల్లో పర్యవేక్షించడం జరిగింది,అనంతరం వారు మాట్లాడుతూ నిజమైన లబ్దిదారునికి అన్యాయం జరగకుండా చూడాలని, సర్వే చేసే సిబ్బంది లిస్ట్ లో ఉన్న ప్రతి ఒక్కరి ఇంటిని సందర్శించాలని సర్వేని పారదర్శకంగా జరపాలని సర్వేలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని ఆదేశించారు,

ఏఎంసి డైరెక్టర్ ను పరామర్శ

- టిపిసిసి కార్యదర్శి సూదిని రాంరెడ్డి..

మాడ్గుల జనవరి 23 (నిజం చెపుతాం): ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడ్గుల మండలంలోని నాగిళ్ళ గ్రామానికి చెందిన ఉడుతల యాదయ్య అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాదులోని నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న టీపీసీసీ కార్యదర్శి సూదిని రామిరెడ్డి గురువారం వైద్యశాలలో చికిత్స పొందుతున్న యాదయ్యను పరామర్శించి మెరుగైన వైద్యం అందించవలసిందిగా డాక్టర్లకు సూచించినట్టు సుద్దపల్లి మాజీ సర్పంచ్ గ్యార నరసింహ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏర్పుల యాదయ్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు కొరకు గ్రామసభ

వంగూర్ జనవరి 23 (నిజం చెపుతాం)నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోని చౌదరిపల్లి గ్రామంలో గురువారం ప్రజా పాలనలో భాగంగా సంక్షేమ పథకాల గూర్చి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామసభ ముఖ్యఅతిథిగా వంగూరు మండల తహసిల్దార్ మురళీమోహన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజా పాలన భాగంగా సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ, అర్హులైన గ్రామస్తులకు కొత్త రేషన్ కార్డులకు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మురళీమోహన్, గిర్ధవర్ వసీం, ఏఈఓ అనిత, టెక్నికల్ అసిస్టెంట్ గణేష్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ ఎర్ర తిరుమలయ్య, గ్రామ పంచాయతీ సెక్రెటరీ గంగ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, తవిటి కురుమయ్య, జంగయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైద్య ఖర్చుల కొరకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం

మాడ్గుల జనవరి 23 (నిజం చెపుతాం):ఆపదలో ఉన్నవారికి అప్పారెడ్డిపల్లి గ్రామస్తులు కొంతమంది ఎక్కడెక్కడో నివాసమున్న మేమున్నామంటు ఆసరాగా నిలిచి తమ వంతుగా సహాయం అందిస్తు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఎన్ఆర్ఐ శ్రీధర్ గోవింద్ అన్నారు. గురువారం మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో పల్లేటి శివ వైద్య ఖర్చుల కోసం క్రౌడ్ ఫండింగ్ ద్వారా సేకరించిన లక్ష రూపాయలు శివ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ తోట చంద్రయ్య యాదవ్,బిఆర్ఎస్ నాయకులు గోవిందు,నరేందర్ లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాజకీయాలకతీతంగా గ్రామస్తులందరు ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పల్లేటి పద్మ యాదయ్య,పల్లేటి జంగమ్మ యాదయ్య,గ్రామస్తులు మహబూబ్,చంద్రయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డులో ఘనంగా ప్రజా పాలన కార్యక్రమం

హుజూర్ నగర్ జనవరి 23 నిజం చెపుతాం న్యూస్ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 26వ తారీకు నుంచి రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ రైతు బీమా మరియు ఇందిరమ్మ ఇండ్లు అవగాహన కార్యక్రమం హుజూర్నగర్ పట్టణం 14వ వార్డులో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ సంపద రెడ్డి. 14వ వార్డు కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలపూడి యోహాన్ ఇందిరాల నరసింహారావు . ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజలకు పథకాల గురించి వివరించి మాట్లాడినారు ఈ కార్యక్రమంలో వార్డు స్పెషల్ ఆఫీసర్ మున్సిపల్ సిబ్బంది. మరియు పెద్దారపు రామకృష్ణ. దుగ్గి సైదులు. కోలపూడి కాంతయ్య. బండి నాగేశ్వరరావు.సోమగాని కృష్ణ. ఇందిరాల లక్ష్మి. నర్సింగ్ ధనమ్మ. నమోదు చంటి. నమోజు నవీన్. రాము. నాగరాజు. సురభి సైదమ్మ.14వ వార్డు మహిళలు యువకులు, పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఎం పార్టీ నాయకులు ఇతర పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

హుజూర్ నగర్ జనవరి 23 నిజం చెపుతాం న్యూస్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదినం సందర్భంగా హుజూర్నగర్ పట్టణంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధులు షేక్ అలీ గార్లపాటి శ్రీనివాస్ లా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు మరియు అన్నదాన కార్యక్రమం కేక్ కటింగ్ ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముత్తినేని శైలేశ్వరరావు మరియు నేరేడు జిల్లా చిలుకూరు మఠంపల్లి చింతలపాలెం హుజూర్నగర్ మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో సుమారుగా 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో షేక్ అలీ మంజు నాదు సత్యనారాయణ చౌదరి పోల వెంకన్న గౌడబెల్లంకొండ రామ జోగి నేలపట్ల అంజయ్య ఎలక వెంకటేశ్వర్లు బొమ్మరాజు అంజి ఆవులపాటి శీను తదితరులు పాల్గొన్నారు

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి...

శేరిలింగంపల్లి, జనవరీ 23 (నిజం చెపుతాం) : – నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారతదేశ స్వాతంత్య సమర యోధుడు, నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను అనే ఆయన నినాదం తో ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని స్థాపించారు...రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈరోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కూకట్పల్లి, దీనబంధు కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నేతాజీ చిత్రపటానికి బీజేపీ నాయకులు , కార్యకర్తలతో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను స్మరించుకుంటూ ఆయన జరిపిన సాయుధ పోరాటం ద్వారా భారతదేశాన్ని బ్రిటిష్ పాలన నుండి విముక్తి చెయ్యాలని తలచిన వారిలో సుభాష్ చంద్రబోస్ ప్రముఖులని తెలిపారు, అంతేకాకుండా నేతాజీ జన్మదినాన్ని పరక్రమ దివాస్ గా జరుపుకుంటామని తెలుపుతూ, ఆయన జాతీయవాదం మరియు దేశభక్తికి ప్రతీక. ఆయన జీవితం అని గురించి, ఆయన చేసిన పనుల గురించి లేదా ఆయన మరణం గురించి చాలా విషయాలు మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి, బాలు యాదవ్, రమేష్, బిజవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, సీనియర్ నాయకులు పర్వతాలు యాదవ్, నర్సింగ్ యాదవ్, గోపాల్ రావు, భూపాల్ రెడ్డి, రాజి రెడ్డి, చారి, నర్సింగ్ రావు,నరేష్,భాస్కర్ రెడ్డి, మురళీ,శ్రీకాంత్ యాదవ్, విజయ్, కళ్యాణ్, లలితా రెడ్డి, మమత, కవిత, రేణుక, బంటీ, పవన్, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం దేవరకొండ శాసనసభ సభ్యులు నేనావత్ బాలు నాయక్

చింతపల్లి జనవరి 23 నిజం చెపుతాం. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం విడుతలవారీగా అమలు చేస్తూ మాట నిలబెట్టుకున్నామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని కుర్మేడు, తక్కలపల్లి గ్రామాలలో గ్రామసభలు జరపగా కుర్మేడు గ్రామంలో పంచాయతి కార్యదర్శి మురళీమోహన్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి వివరించారు. గ్రామ సభలో నిక్కచిత్తంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజలు చెప్పాలని గ్రామంలోని ప్రజల నిర్ణయం మేరకే లబ్ధిదారుల ఎంపిక ఇందులో ఏ రాజకీయ నాయకులకు ప్రమేయం ఉండదని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు.దేవరకొండ నియోజకవర్గానికి చేసేందుకు మన ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మరికొన్ని ఇండ్లు తెస్తానని కూడా మరియు డేండి ఎత్తిపోతల పథకం కూడా అమలు కావడంవల్ల మన ప్రాంత ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎమ్మార్వో రవి కాంత్ శర్మ,ఎంపీడీవో సుజాత,ఏవో నరసింహ,తాజా మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం మాజీ సర్పంచ్ కురుమేటి బజార్,గౌని జంగయ్య,నాదిరి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మేటి అభిలాష్,కాంగ్రెస్ నాయకులు కురుమేటి రామకృష్ణ,బుర్రి యాదయ్య,ముద్దం శేఖర్,కుర్మేటి శ్రీను, పెంటమల్ల శ్రీశైలం,వి బి కే కుర్మేటి చైతన్య, జక్కుల విజయలక్ష్మి,కుర్మేటి సైదమ్మ మరియు గ్రామ ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి- ఎస్ఎఫ్ఐ

- కేజీబీవీ పాలకీడుబాలికల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదు.

- ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఎం. రాజు.

పాలకీడు జనవరి ,23 (నిజం చెపుతాం న్యూస్):విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని గురువారం కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పాలకీడు మండలం లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఎం రాజు మాట్లాడుతూ పాలకీడు మండలంలోని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో విద్యార్థులు కు నాణ్యమైన భోజనము పెట్టకుండా ఉడికి ముద్దైనా అన్నని విద్యార్థులకు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. విద్యార్థులు గుడికి ముద్దైన అన్నాన్ని తిని తినలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు నానమైన భోజనము పెట్టకుండా ఎటువంటి మెనూ పాటించకుండా విద్యార్థులకు ఇష్టం వచ్చినట్టు వడ్డిస్తున్నారు అని ఆహారాన్ని తిని తినక విద్యార్థులు అనారోగ్య పాలవుతున్నారని ఆయన వాపోయారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు . విద్యార్థులకు నాణ్యమైన భోజన పెట్టకుండా హాస్టల్ యజమాన్యం విద్యార్థుల కడుపు కొడుతున్నారని అంతేకాకుండ సాయంత్రం విద్యార్థులకు ఇచ్చే స్నాక్స్ కూడా సరిగా అందడం లేదని ఆయన మండిపడ్డారు. సాంబార్ కు బదులుగా నీళ్ల చారు పోస్తూ ఆకుకూరల పప్పు చేయవలసిన మెనూ ఎటువంటి ఆకుకూర లేకుండా పప్పు వండడం గమనర్హమని ఆయన అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న టైం లో పెరుగు పెట్టడం లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు పోస్టిక్ ఆహారము అందక అనారోగ్య పాలవుతున్నారని వెంటనే మెనూ ప్రకారంగా భోజనం పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వము నిర్వహించిన ఆహార పదార్థాలను నిర్వీర్యం చేయకూడదని విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని తన కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్ శృతి మౌనిక జయ దివ్య తదితరులు పాల్గొన్నారు.అభినందనలతోఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఏం రాజు

అర్హులకు పథకాలు అందేలా చూస్తాం

- మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

హుజూర్ నగర్ జనవరి 23 నిజం చెపుతాం న్యూస్మున్సిపాలిటీ పరిధిలో 15,16,17,18,19,20,21 వార్డులో ప్రజా పాలనా సభలుతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు పథకాలు అందేలా చూస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి. అన్నారు.గురువారం హుజూర్ నగర్ మున్సిపాలిటీలోని 15 , 16,17,1819,వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలలో మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లీ అర్చన రవిమున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసిపాల్గొని దరఖాస్తులను పరిశీలించి,అర్హులైన వారి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గత పది సంవత్సరాల నుంచి ఇవ్వని రేషన్ కార్డులను పెద ప్రజలకు ఇవ్వాలని సదుద్దేశంతో ఈ నెల 26 నుండి రేషన్ కార్డుతో సహా ఇతర పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు.నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలకుఅర్హులైన అందరి దగ్గర నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని చెప్పారు

షెడ్యూల్డ్ కులాలు ఉప-ప్రణాళికలో భాగంగా జీవన ఎరువుల పంపిణీ కార్యక్రమం

గరిడేపల్లి జనవరి 23(నిజం చెపుతాం) కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో గురువారం రోజు షెడ్యూల్డ్ కులాలు సబ్-ప్లాన్ ఉప-ప్రణాళికలో భాగంగా ఎంపిక చేసిన షెడ్యూల్డ్ కులాల రైతులకు జీవన ఎరువులను పంపిణీ చేయడం జరిగిందని కే . వి.కే -గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్చార్జి డి.నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ ఏ ఐ ఆర్ డి బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ జి . సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సమీకృత వ్యవసాయం విధానాల పాటించడం ద్వారా షెడ్యూల్డ్ కులాలు రైతుల జీవనోపాధిని మెరుగు పడుతుంది అన్నారు. షెడ్యూల్డ్ కులాలు ఉప ప్రణాళిక కింద నిర్వహించే కార్యక్రమాల గురించి రైతులకు వివరించడం జరిగింది. కే.వి.కే- గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ. కిరణ్, షెడ్యూల్డ్ కులాలు రైతులకు సేంద్రియ వ్యవసాయ విధానాలు, జీవన ఎరువులు ఉపయోగించడం వల్ల కలిగే లాభాల గురించి వివరించడం జరిగింది. తర్వాత ఈ కార్యక్రమంలో భాగంగా జీవన ఎరువులు అయిన అజోస్పరిల్లం, ఫాస్ఫో బ్యాక్టీరియా, పొటాషియం బ్యాక్టీరియా, జీవ శీలింద్రనాసులైన ట్రైకోడెర్మా, సుడోమొనాస్ లను 50 మంది రైతులకు రెండు కేజీల చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ ఐ ఆర్ డి బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ జి. సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ బి. వెంకటేశ్వర్లు. కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి. నరేష్, ఎ.కిరణ్, సీ.హెచ్ నరేష్, డి. ఆదర్శ్ మరియు షెడ్యూల్డ్ రైతులు బి.నాగశేఖర్, ఎం.సైదులు, కే.వెంకన్న, బి. ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరి గిరి వ్యాపారులకు... శతగోపం పెట్టిన... రాజస్థానీ

- వ్యాపారుల నుండి 10 లక్షలతో.. పలాయించిన వైనం.

తుంగతుర్తి జనవరి 23 నిజం చెపుతాంతుంగతుర్తి లో గిరి గిరి వ్యాపారులకు.. ఓ రాజస్థానీ వ్యాపారుడు.. సుమారు 10 లక్షలు తీసుకొని... వ్యాపారం చేస్తు.. నమ్మించి రాత్రికి రాత్రే షాపులోని సామానుతో సహా ఫలాయనం చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.ఓ రాజస్థానీ కుటుంబం వ్యాపారం కోసం తుంగతుర్తి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై మొదట ఓ షాపులో పెట్టి.. రెండు సంవత్సరాలు పైగా ఈ ప్రాంతంలో వ్యాపారం చేసుకుంటూ.. గిరి గిరి వ్యాపారుల నుండి 50,000 వేలు మరొక కొంతమందిని లక్ష రూపాయలు చిట్టి ల రూపంలో తీసుకొని... ప్రతిరోజు అంతోకొంతో చెల్లిస్తూ... నమకం సాగాడు. రాను రాను రాజస్థానీని.. వ్యాపారం క్రేజీ పెరగడంతో... నేనిస్తానంటే నేను ఇస్తానని.. గిరి గిరి వ్యాపారులు ముందుకు రావడంతో సుమారు పది లక్షల తీసుకొని ఉదాయించినట్లు మండల కేంద్రంలో గుసగుసలు జరుగుతున్నాయి.. కొంతమంది గిరి గిరి దారులు... పోలీస్ స్టేషన్ కూడా ఆశ్రయించినట్లు సమాచారం.. గత కొన్ని సంవత్సరాలుగా స్థానికంగా వ్యాపారం చేసుకునేటువంటి వ్యాపారులను నేడు నమ్మలేని పరిస్థితులు రావడం గమనార్హం. జరిగిన సంఘటనపై విచారణ జరిపించాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.

ప్రజాపాలన కార్యక్రమంలో మూడో రోజు 5, 6, 12 ,13 ,వార్డుల్లో సమావేశాలు

- మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అధ్యక్షతన.
- ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,

నేరేడుచర్ల జనవరి ,23 (నిజం చెపుతాం న్యూస్):తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు " ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డుల" అర్హుల జాబితా సిద్ధం చేసి వార్డు సభల ఆమోదం కొరకు ప్రభుత్వఆదేశాలనుసారం తేది: 23.01.2025 నాడు 5వ వార్డు, 6వ వార్డు, 12వ వార్డు 13వ వార్డు సభలలో రేషన్ కార్డు లబ్దిదారుల జాబితా, ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల జాబితా, రైతు భరోసా అనర్హుల జాబితా చదివి వినిపించి వార్డు సభల ఆమోదం పొందటం జరిగినది. అని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లిస్టులో పేర్లు వచ్చిన వాళ్ళందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఎవరైనా పేర్లు తప్పులుంటేసరిచూసుకోగలరు తెలిపారు. 5,6,12,13వార్డు సభలలో చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ,వైస్ చైర్మన్ 5వ వార్డు కౌన్సిలర్ అలక సరిత , 1వ వార్డు కౌన్సిలర్ కొణతం వెంకట్ రెడ్డి 6వ వార్డు కౌన్సిలర్ తాళ్ళూరి సాయిరాం 12వ వార్డు కౌన్సిలర్ బైరెడ్డి జితేందర్ రెడ్డి కమిషనర్ శ్రీ యడవెల్లి అశోక్ రెడ్డి ఆర్ ఐ నర్సయ్య పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు ప్రజలు, వార్డు అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు . ఎ

ఘనంగానేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

- పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల జనవరి 23 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల బిజెపి కార్యాలయంలో చంద్రబోస్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకురాలు, హుజూర్నగర్ నియోజకవర్గ బిజెపిపార్టీ ఇన్చార్జ్ చల్ల శ్రీలతరెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ఆలోచనలను సాధించే దిశలో యువత ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని తెలియజేశారుపట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు నేతాజీ ని ఆదర్శంగా తీసుకోవాలని అందరూ దేశ ఐక్యతకు పాటుపడాలని, తెలియజేయగా మండల అధ్యక్షులు గొడ్డేటి పవన్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం సాధించడంలో సుభాష్ చంద్రబోస్ త్యాగాన్ని ధైర్యాన్ని కొనియాడారుఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు , జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి ,పార్తనబోయిన విజయ్ కుమార్ ,పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమళ్ళ రామమూర్తి , జూలూరి అశోక్ , మండల ప్రధాన కార్యదర్శి పగిడి శ్రీనివాస్ , పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి ,మండల, పట్టణ బూత్ అధ్యక్షులు పుల్లెంల సతీష్ గౌడ్ , ఏమిరెడ్డి శంకర్ రెడ్డి , కాలం నాగయ్య , ఎడవల్లి సైదిరెడ్డి , కాల్వ సైదులు , కిరణ్ కుమార్ కార్యకర్తలు కటికోల వినయ్ గౌడ్ , దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ధర్మ సమాజ్ పార్టీ భారత రాజ్యాంగ చైతన్య ఉద్యమం

- జిల్లా నాయకులు అవిరెడ్ల నాగేంద్రబాబు .

నేరేడుచర్ల జనవరి 23 (నిజం చెపుతాం న్యూస్):ధర్మ సమాజ్ పార్టీ %ఉ% బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి లక్ష ఉత్తరాల పోస్ట్ చేయు కార్యక్రమంలో భాగంగా. నేరేడుచర్ల మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించి. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు అవిరెండ్ల నాగేంద్ర బాబు మహారాజ్ మాట్లాడుతూ . భారత గణతంత్ర దినోత్సవం – భారత రాజ్యాంగ అమలైన దినోత్సవం రిపబ్లిక్ డే రోజు జనవరి 26 న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని, దాని రూపశిల్పి డా. అంబేద్కర్ చిత్రపటాన్ని.అక్కడ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థనా స్థానంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించేలాగముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వేతర సంస్థలను కూడా ఆదేశించాలని డిమాండ్ లేఖను రాస్తున్నామన్నారు త్వరగా అమలు నిర్ణయాన్ని జీవో.ద్వారా తీసుకుంటారనీ ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి సభ్యులుఅవిరెండ్ల నాగేంద్రబాబు యడవెల్లి అరుణ్, ఇంజమూరి మల్లయ్య, ఇంజమూరి యల్లయ్య , మంద కాంతయ్య , ఊట్కూరి సైదులు చిలకరాజు నాగరాజు పోతుగంటి మధు, నరేష్ అంబేద్కర్ సంఘం ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

తుంగతుర్తి జనవరి 23 నిజం చెపుతాంతెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి లబ్ధి చేకూర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల రెడ్డి అన్నారు గురువారం నూతనకల్ మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలనలో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన వారి జాబితా ఆమెదించుకొనుట కొరకు నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో. పాల్గొని మాట్లాడారురైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.ఈ నాలుగు పథకాలో పేర్లు లేని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు అని పేర్కొన్నారు ఎవరు అధైర్య పడవద్దని తెలిపారుప్రతి పేదవారికి లబ్ధిచేకుర్చడమే ప్రభుత్వ లక్ష్యం పథకాలు సమర్ధవంతంగా అమలుచేసి రైతులు, పేదల కండ్లలో ఆనందం చూడడమే మన ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చైర్మన్ నాగం జయసుధ రెడ్డి అధికారులు మురళిబాబు తదితరులు పాల్గొన్నారు

లేబర్ కార్డు కలిగి ఉన్నవారికి ఉచిత మెడికల్ క్యాంపు

హుజూర్ నగర్ జనవరి 23 నిజం చెపుతాం న్యూస్మినిస్ట్రీ ఆఫ్ లేబర్ డిపార్ట్మెంట్నుండి సిఎస్సిహెల్త్ కేర్ వారిఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగి ఉన్న వారికి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వయించటం జరిగింది గురువారం 19 వార్డు శ్రీనగర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు ఇంటి వద్ద క్యాంపు నిర్వహించడం జరిగిందిఈ క్యాంపు కార్యక్రమాన్ని ఉద్దేశించిటి పి సి సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషాలి 19 వార్డ్ కౌన్సిలర్ అట్లూరి హరిబాబు మంజుల గార్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోసుమారు లేబర్ హెల్త్ కార్డులు 5400 మంది ఉన్నారని వీరందరికీ ప్రతినెలా వివిధ ఏరియాలలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారన్నారు వివిధ రకాల పరీక్షలు ఈ క్యాంపు నందు లేబర్ కార్డు పై 52 పైగా రకాల పరీక్షలు ఉదాహరణ షుగర్ హెచ్ బి ఏ 1 సి థైరాయిడ్,విటమిన్ డి ఊపిరితిత్తులు,కిడ్నీ,లివర్ గుండె బ్లడ్ గ్రూపింగ్, ,క్యాన్సర్, ఎలర్జీ సంబందిత సమస్యలకు వైద్య పరీక్షలు చేయబడునుజిల్లా కోఆర్డినేటర్ రాకేష్,శిబిరం కోఆర్డినేటర్ వినయ్, వైద్య సిబ్బంది రమాదేవి, సంధ్య, గోపి రాజు నవీన్,కరుణాకర్, వీరి ద్వారా నమూనాలు సేకరించి వైద్య పరీక్షలు నిర్వహించారులేబర్ కార్డు తీసుకొని వచ్చి లేబర్ కార్డు పోగొట్టుకున్న వారైనా ఎక్కడైనా పెట్టి మర్చిపోయిన వారైనా సరే మెడికల్ క్యాంప్ ని సద్వినియోగ పరుచుకోగలరుఈ కార్యక్రమంలోలి ఎస్కే.యూసుబ్,రమ్య,ఎస్.కె మోహిన్,గొట్టే వెంకట్,లక్ష్మయ్య,బాలమ్మ,శిరీష,రాధా,మున్నమ్మ, నాగుల్,పద్మ,రాజు,కాశమ్మ,జానీ బేగం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ప్రెస్ క్లబ్ సభ్యులకు సన్మానం...

టిడిపి నాయకులు పోటు రంగా రావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్లమెంట్ నాయకులు వాసిరెడ్డి చలపతిరావు అధ్యక్షతన నిర్వహించిన 'మణుగూరు ప్రెస్ క్లబ్ 2025' సభ్యులుగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష , కార్యదర్శి మరియు ట్రెజరర్ గా పిండిగా వెంకట్, మార్తీ శ్రీనివాస్ మరియు సాబీర్ పాషా లను ఎంపికైన నూతన కమిటీకి తెలుగుదేశం పార్టీ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు మాట్లాడుతూ విలువలు కలిగిన జర్నలిజం తోనే సమాజం మనుగడ సాధిస్తుందని, మెరుగైన సమాజం కోసం పాత్రికేయులు నిరంతరం కృషి చేయాలని పత్రిక విలువలు వాటి విధానాలను నేటి సమాజానికి అందించి సమాచార విజ్ఞానాన్ని తెలుసుకొని పాత్రికేయులు మరింత ముందుకు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నాణ్యమైన, విశ్వసనీయ సమాచారాన్ని అందించడంలో ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి చేయాలని ఆయన సూచించారు. అలాగే రాబోవు రోజుల్లో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుంది అని పినపాక నియోజకవర్గం బలంగా ఉన్నామని రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పునర్ వైభవం చాటుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నేతలు వట్టం నారాయణ దొర, టిఎన్టియుసి నాయకులు గల నాగభూషణం, మాజీ సర్పంచ్ బచ్చల భారతి, మల్లీడి లోకేష్, పూర్ణ, హరి, యార్లగడ్డ రాజా, మల్లంపటి రాజేశ్వరరావు, చావా రామారావు, బచ్చల సుమేష్, వాసు పొడుతూరు రవీందర్, మహిళా నేతలు ఎస్.కె కమురునిషా బేగం, చావా శ్రీదేవి, రమా తదితర పార్టీ నేతలు కార్యకర్తలు, జర్నలిస్టు సోదరులు పాల్గొన్నారు.

సొంత స్థలం లేని పేదలకు స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలి...

- అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి...
- సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్...

భద్రాచలం జనవరి 23 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఉపాధి హామీ పనులతో సంబంధం లేకుండా వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, ఇంటి స్థలం లేనివారికి స్థలం కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, భద్రాచలం పట్టణంలో హడావుడిగా కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు సౌకర్యాలు కల్పించాలని, అర్హులుగా ప్రకటించిన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని బుధవారం జరిగిన గ్రామసభలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్ చేయడం జరిగింది. బుధవారం భద్రాచలం పట్టణంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధికారులను, స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు,ను ఈ అంశాలపై సమాధానం చెప్పాలని ప్రశ్నించడం జరిగింది. భద్రాచలం పట్టణంలో సుమారు 2000 మంది వ్యవసాయ పనులకు పురుషోత్తపట్నం తూర్పాక రెడ్డిపాలెం గ్రామాలలోని పంట పొలాలకు కూలి పనులు చేయడం కోసం వెళ్తున్నారని వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి పనులు చేయడానికి భద్రాచలం పట్టణంలో స్థలమే లేకపోవడంతో ఉపాధి పనులు చూపించలేని పరిస్థితి ఏర్పడిందని అందుకోసం ఉపాధి పనులతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని అన్నారు. సొంత స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో హడావుడిగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని అక్కడ మంచినీళ్లు కరెంటు డ్రైను రోడ్లు ఎటువంటి సౌకర్యాలు లేవని, వెంటనే అక్కడ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈరోజు గ్రామ సభలో అర్హులుగా గుర్తించిన వారి పేర్లు మాత్రమే ప్రకటించారని వారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 80,000 జనాభా గలిగిన భద్రాచలం పట్టణంలో ఒకే కేంద్రంలో గ్రామసభ జరపడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని వార్డులు వారిగా గ్రామసభ జరిపి ఉండాల్సింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు ఏ రత్నం, యస్ డి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నాయకుల పై జరిగిన దాడికి నిరసనగా

- ర్యాలీ నిర్వహించిన భద్రాచలం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు.

భద్రాచలం జనవరి 23 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బుధవారం గాంధీభవన్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుల పై జరిగిన దాడికి నిరసనగా భద్రాచలంలో ర్యాలీ నిర్వహించిన భద్రాచలం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు.బ్రిడ్జి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి దళిత యువజన నాయకుడు పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు.బాధితులకు అండగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర అటవీ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ డిసిసి అధ్యక్షులు వీరయ్య.ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఫోన్లో సమాచారం ఇచ్చి దాడికి పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలని కోరడం జరిగింది.దాడి జరిగిన విషయంపై పూర్తి సమాచారం తీసుకొని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు.

గ్రామసభను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే

- పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి
- ప్రతి గ్రామసభలో స్థానికుల సలహాలు సూచనలు తప్పక తీసుకోవాలి
- లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు జరగకుండా చూసుకునే బాధ్యత అధికారులదే

భద్రాచలం జనవరి 23 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:భద్రాచలంగ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతున్న గ్రామసభలో స్థానిక శాసనసభ్యులు ప్రజా సేవకులు డాక్టర్ తెల్లం వెంకట్రావు,పాల్గొని అధికారులు నమోదు చేస్తున్న సమాచారాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ నిష్పక్షపాతంగా పారదర్శకంగా గ్రామస్తుల సలహాలు సూచనలు మేరకు నిజమైన అర్హులకు నష్టం లేకుండా ప్రభుత్వం అందించే పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

25న టి డి సి ఏ ఆధ్వర్యంలో అండర్ 17 క్రికెట్ సెలక్షన్స్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఈనెల 25న ఖమ్మంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో అండర్ 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రికెట్ సెలక్షన్ జరుగుతున్నట్లు, (టి డి సి ఏ) జిల్లా కన్వీనర్ సోలం శ్రీనివాస్ తెలిపారు. మణుగూరు లోని, ఎస్ ఏ ఆర్ క్రికెట్ అకాడమీలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను, ఉత్తేజ పరచడానికి గ్రామంలోని ఉత్తమ ప్రతిభను వెలికి తీసే ఆలోచనలో ఈ కార్యక్రమం చేయబడుతున్నట్లు ఆయన ఈ సందర్భంలో తెలియజేశారు. ఆసక్తి గల క్రీడాకారులు డేట్ అఫ్ బర్త్ లేదా ఆధార్ కార్డుతో సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియం ఖమ్మం నందు ఉదయం 9 గంటలకు హాజరు కాగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు రాయి సాబ్, అశోక్, పగిడిపల్లి సతీష్, సాయి,రాజు తదితరులు పాల్గొన్నారు

సుందరయ్య నగర్ కుంకుడు చెట్ల గుంపు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కుంకుడు చెట్ల గుంపు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రామ సభను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రామసభలను ప్రభుత్వ అధికారులకు ప్రజలు సహకరించాలని ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును అందిస్తామని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్ టౌన్ అధ్యక్షులు శివ సైదులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

"నీ ప్రాణాన్ని పణంగా పెట్టకు" ఇతరుల ప్రాణాలను పణంగా పెట్టకు

-సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్
- రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం
ఆర్.టి.ఏ.కార్యాలయం భద్రాచలం

భద్రాచలం జనవరి 23 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం,గురువారంజాతీయరోడ్డుభద్రతామాసోత్సవాల సందర్భంగా,రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆవరణలో వాహనదారులు, డ్రైవర్లు, లెర్నింగ్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చిన దరఖాస్తుదారుల కోసం సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంగం వెంకటపుల్లయ్య మాట్లాడుతూ"రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చు. డ్రైవింగ్ సమయంలో ఓపిక లేకపోవడం లేదా చిన్నపాటి పొరపాటు.తమ మరియు ఇతరుల ప్రాణాలకు గణనీయమైన ముప్పుగా మారుతుందని" ఆవేదనతో తెలిపారు. అందరూ భద్రతా నియమాలు పాటించి, కుటుంబ సభ్యులకు ఆనందం పంచాలని, విషాదాన్ని నింపకూడదని కోరుతూ వివేకంగా డ్రైవింగ్ చేయాలని ముఖ్యంగా యువతకు సూచించారు.డ్రైవర్ల బాధ్యతను గుర్తు చేస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించడంలో తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన సూత్రాలు సులభమైన పద్ధతిలో వివరించారు "నీ ప్రాణాన్ని పణంగా పెట్టకు, ఇతరుల ప్రాణాలను పణంగా పెట్టకు" అనే సందేశంతో, రోడ్డు భద్రతపై స్పష్టమైన అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా మనందరం భద్రంగా ఉండగలమని, అవగాహన కార్యక్రమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడం ముఖ్యమని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

ప్రభుత్వ ఆరు పథకాలు అందించడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం

- మండల బి ఆర్ఎస్ నాయకులు చావా వెంకట రామారావు
జనవరి 23 నిజం చెపుతాం న్యూస్ వైరా కాన్స్టెన్సీ

ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం నియోజకవర్గంలోని అన్ని పంచాయితీలలో జరుగుతున్న పేద ప్రజలు ఎంపికలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది ఈ పథకాల లబ్ధిదారులను లిస్టు తయారు చేయడంలో అధికారులు మాకు తెలియదు అంటారు ఇందిరమ్మ కమిటీ మాకు తెలియదు అంటారు వాళ్ళ లిస్ట్ అంతా పై నుండి వచ్చింది అంటున్నారుప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడం కొరకు సోమవారం నుండి నిర్వహిస్తున్న గ్రామసభలలో ప్రభుత్వంతో పాటు అధికారులకు కూడా తీవ్ర వ్యతిరేకత వస్తుంది ప్రజలు తీవ్ర ఆందోళనలు చేస్తున్నారు ఏ పథకంలో చూసిన అనర్హులను జాబితాలో చేర్చారని ఆందోళనకు దిగుతున్నారు అయితే కాకర్ల గ్రామంలో తాహసిల్దార్ సమక్షంలో నిర్వహించిన గ్రామ సభలో మండల బిఆర్ఎస్ నాయకులు చావ వెంకట రామారావు అధికారులను నిలదీశారు నాయకుల ఒత్తిడికి అధికారులు తలంచొదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందే విధంగా అధికారులు కృషి చేయాలని, ఇప్పటికే ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే ప్రచారం జరుగుతుందని,ఈ ప్రచారాలను ప్రజల నుండి వేరు చేయాలంటే ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకే అందాలని ఆయన కోరారు.

తెలుగు కీర్తి జాతీయ పురస్కార అవార్డుకు.. లక్ష్మణ్ కుమార్. వరలక్ష్మి ఎంపిక..

- కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్.. డాక్టర్. ప్రతాప్ చేతుల మీదుగా అవార్డు.. ప్రధాన
- బోయి హైమావతి కి ఉమెన్ ఐకాన్ అవార్డు..

చర్ల,జనవరి23(నిజం న్యూస్)వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, అంతర్జాతీయ సంస్థ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ ప్రతిభా పురస్కారాల కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో శ్రీ కౌతపూర్ణనంద్ విళాస్ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్ కె. ప్రతాప్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో తెలుగు సంస్కృతి,తెలుగు వైభవం,సాహిత్యం కళల పరిరక్షణకు కృషి చేస్తూ,కవితలు,పాటలు,కథలు వ్రాస్తూ యువ రచయితలుగా సాహితీ కుటుంబంలో పేరు సంపాదించుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇద్దరికీ ఈ అవార్డు దక్కింది, భద్రాచలం పౌల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్పర్సన్ వి. వరలక్ష్మి. చర్ల మండలలకు చెందిన ప్రవేట్ కళాశాల ప్రిన్సిపాల్ జర్నలిస్ట్ జి. లక్ష్మణ్ కుమార్ లకు "తెలుగు కీర్తి"ప్రతిభా పురస్కార అవార్డులు గురువారం అందుకున్నారు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కవులకు అవార్డు రావడం పట్ల పలువురు కళాకారులు కవులు అధికారులు ప్రశంసించారు, ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విభిన్న కళలతో పలువురిని ఆకర్షించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని మిమిక్రీ కవితలు రచనలలో మంచి గుర్తింపు తెచ్చుకోవడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కె. ప్రతాప్ అవార్డు ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు, త్వరలో భద్రాచలంలో జరగబోయే కవి సమ్మేళన కార్యక్రమం లో 'లక్ష్య పెట్టా మరువబోకు లక్ష్మన్న మాట' అనే వంద పద్యాలతో ఉండే పుస్తకాన్ని ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ అవార్డులతో పాటుగా ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన శ్యామ్ సునార్కాని కి మరియు హైదరాబాద్ కు చెందిన పిట్లం కొండలరావుకి 'యువ తేజం' అవార్డు దక్కింది, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు రెండు వందల మంది వరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ,వైభవంగా జరిపిన కవులను కళాకారులను శ్రీ శ్రీ కళా వేదికకుటుంబాన్ని పలువురు జిల్లా కవులు కళాకారులు వీరిని అభినందించారు. తెలుగు కీర్తి అవార్డు కార్యక్రమంలో భాగంగా మహాకవిబోయి భీమన్న సతీమణి బోయి హైమావతి కి ఉమెన్ ఐకాన్అవార్డును అందజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాఅధ్యక్షులు డాక్టర్ నల్లా నరసింహమూర్తి నడక ఆరోగ్యం అంశంపైరచించిన 112వ నానీల కవిత సంపుటి నడక విజేత పుస్తకాన్నిడాక్టర్భత్రిమండ ప్రతాప్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. బోయి హేమావతి కవిడాక్టర్ నల్లా నరసింహమూర్తిని ప్రశంసించారు. కార్యక్రమంలో శ్రీ శ్రీకళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి టి. పార్థసారధి, గోదావరిదినపత్రిక సంపాదకుడు బోళ్ల సతీష్ బాబు, దూరదర్శన్ డిప్యూటీడైరెక్టర్ గుత్తికొండ కొండలరావు, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్పి కొండా నరసింహారావు, రాజమహేంద్రవరంనన్నయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తర పట్లసత్యనారాయణ, నవ మల్లీ తీగ మాసపత్రిక సంపాదకుడు కలిమిశ్రీ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ కార్యదర్శి పెంచలయ్య శ్రీశ్రీకళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలుఈశ్వరి భూషణం, జాతీయ కమిటీ కార్యదర్శి మాకే బాలార్జునసత్యనారాయణ, శ్రీ శ్రీ కళావేదిక యువతరం కవిత వేదికఅధ్యక్షుడు గరిమెళ్ల రాజేంద్రప్రసాద్, జాతీయ మహిళా అధ్యక్షురాలుచిట్టి అనిత, జాతీయ కమిటీ ప్రతినిధి నల్లా భాగ్యలక్ష్మి, జాతీయవిందు జాతీయ కోఆర్డినేటర్ నూక సంపత్ కుమార్ పుల్లేటికుర్రుశీను బాబు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

-కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ వస్తుంది
-దేశంలోనే మొదటిసారిగా భూమి లేని రైతులకు 12000 అందిస్తున్నాం
- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 23 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం లిస్టులో పేర్లు రాని వారు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, అర్థులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందింపజేస్తమని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.పినపాక మండలం జానంపేటగ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పై అధికారులు ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాల అమలు కోసం గ్రామ సభ నిర్వహించి అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటికీ అమలుచేస్తోందన్నారు. ఈ నెల 26 నుంచి నాలుగు పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు అపోహలు పెట్టుకోవద్దని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎకరాకు రూ.ఆరు వేల చొప్పున రైతు భరోసా వేయనున్నట్లు తెలిపారు. దేశంలోనే మొదటి సారిగా భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అద్దంకి నరేష్, ఏడిఏ తాతారావు, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి వెంకటరెడ్డి, చీకటి సత్యనారాయణ, పంచాయతీ, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

విమానాశ్రమ ఏర్పాటుకు స్థల పరిశీలనకు ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం పర్యటన..

- జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు ఆవశ్యకతను బృంద సభ్యులకు వివరించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి. .
- జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుంది : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- విమానాశ్రయ ఏర్పాటు ద్వారా వాణిజ్య రంగం అభివృద్ధి : కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నిజం చెపుతాం) : భద్రాద్రి జిల్లా వాసుల చిరకాల వాంఛ అయినటువంటి విమానాశ్రయ ఏర్పాటుకు ముందడుగు పడింది. గురువారం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి గాను అనువైన స్థల అధ్యాయనకి కేంద్రం నుండి ఆరుగురు ఏరో ప్లానింగ్ అధికారి అబ్దుల్ అజీజ్, ఆర్కిటెక్చర్ అధికారి మొహమ్మద్ సాకిబ్, ఆపరేషన్ అధికారి ప్రశాంత్ గుప్తా, సి.ఎన్.ఎస్ అధికారి ఆర్.దివాకర్ ,ఇంజనీరింగ్ అధికారి సి, మనీష్ జోన్వాల్ మరియు ,ఎఫ్ పి డి అధికారి ప్రవీణ్ ఉన్నికృష్ణన్ సభ్యులతో కూడిన ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏ ఏ ఐ) బృందం కొత్తగూడెం గరీబ్ పేట చుట్టూ సుజాతనగర్, చుంచుపల్లి కొత్తగూడెం మండలాల పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బృంద సభ్యులకు విమానాశ్రయ ఏర్పాటుకు ఈ స్థలం గుర్తించడానికి గాను గల కారణాలను మరియు జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చిరకాల వాంఛ అని ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా ఆస్పిరేషన్ జిల్లా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన సభ్యులకు వివరించారు. అనంతరం మ్యాప్ ద్వారా స్థలం యొక్క వివరాలను సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుందని దానికి గాను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల కృషితో ఎయిర్పోర్ట్ స్థాపనకు సాధ్య అసాధ్యాల ను పరిశీలించడానికి కేంద్ర బృందం జిల్లాకు వచ్చిందన్నారు. విమానాశ్రయ స్థాపనకు గాను మొత్తం 950 ఎకరాల భూమిని సూచించామని దీనిలో 20 నుండి 30 శాతం పట్టా భూములు, 70 శాతం అవి భూములు ఉన్నాయని తెలిపారు. కేంద్ర బృంద సభ్యులకు విమానాశ్రయం ఏర్పాటు వల్ల జిల్లా కి జరిగే అభివృద్ధి గురించి వివరించినట్లు ఆయన తెలిపారు. అనంతరం విమానాశ్రయ ఏర్పాటుకు జిల్లాకు విచ్చేసిన కేంద్ర బృంద సభ్యులను శాలువా మరియు మేమంటో లతో సత్కరించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, సిపిఓ సంజీవరావు, ఎంపీటీసీఎల్ ఎస్సీ మహేందర్,ఆర్ ఎం బి ఈఈ వెంకటేశ్వర్లు, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష,మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే వేడుకల్లో డా.అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి..

- జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్... తోటమల్ల

చర్ల, జనవరి 23 (నిజం న్యూస్) : జనవరి 26న జరగనున్న రిపబ్లిక్ డే వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణ మూర్తి అధికారులకు,అనధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జనవరి 26 ఆదివారం జరగబోవు రిపబ్లిక్ డే వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కోరారు. భారత గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగ నిర్మాతను స్మరించుకోవడం భారత పౌరులుగా మన బాధ్యత అని అన్నారు. అలాగే అంబేద్కర్ గురించి నేటి సమాజానికి, ముఖ్యంగా యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించేలా రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనే వక్తలు ప్రసంగించాలని కోరారు. అంబేద్కర్ ఐడియాలజీ ద్వారా గానే సామాజిక స్పృహ,ప్రజా చైతన్యం లభిస్తుందని తెలిపారు. ప్రపంచ దేశాలకు ఆదర్శవంతంగా నిలవడానికి, భారత రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ని మర్చిపోవడం అంటే భారత రాజ్యాంగాన్ని గౌరవించకపోవడమే అని అన్నారు. అంబేద్కర్ పట్ల ఎవరైనా వివక్ష చూయించి రిపబ్లిక్ డే వేడుకల్లో చిత్రపటాన్ని పెట్టని యెడల జాతీయ మాల మహానాడు నాయకులు,కార్యకర్తలు అంగీకరించరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా కో- కన్వీనర్ ఎడెల్లి గణపతి, సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు రమణారావు, మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షులు మోత్కూరి ప్రభాకర్, మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు, సోషల్ మీడియా నాయకులు బోళ్ల వినోద్, నాయకులు కొంగూరు సత్యనారాయణ, తోటమల్ల రవికుమార్, తోట మల్ల కృష్ణారావు, పాముల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.